నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 27, అక్టోబర్ 2024 16 పేజీలు





# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్**

ప్రభాతవార్త, సూర్యాపేట :

పేదవారికి ప్రభుత్వ హాస్పిటలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. 2వ పేజీలో...

# ధాన్యం..కొనేదెన్నడో..?

**జాడలేని కొనుగోలు కేంద్రాలు**

**జాలిచూపని అధికార యంత్రాంగం**

**దళారులను ఆశ్రయిస్తున్న రైతులు**

**అందినకాడికి దోచుకుంటున్న మధ్య దళారీలు**

**దళారుల పాలవుతున్న ధాన్యం**

భువనగిరి, ప్రభాతవార్త :

ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు నాధుడే కరువు అవడంతో అడ్డికి పావుశేరు మధ్య దళారీలకు అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించింది. ప్రతి కొనుగోలు కేంద్రంలో గిట్టుబాటు ధర కలించి పండించిన ధాన్యాన్ని తూకం వేయాల్సిన క్షేత్రస్థాయి అధికార యంత్రాంగం తప్పుడు గణాంకాలను అధికారులకు చేరవేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 369 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తే అందులో సగం కొనుగోలు కేంద్రాలు నేటికి ప్రారంభానికి నోచుకోవడం లేదు. వరికోతలు ప్రారంభం అయ్యి 20 రోజులు గడిచిపోతున్నా కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి నోచుకోకపోవడంతో మధ్య దళారీ వ్యాపారులు దానిని ఆసరాగా చేసుకుని అందిన కాడిని దోచుకుంటున్నారు.

ధాన్యం ఆరబెట్టడానికి ముప్పతిప్పలు పడుతున్నా కొనుగోలు కేంద్రాలు కొన్ని మండలాల్లో చేర్చుకోకపోవడంతో వేబ్రిడ్జి క్యాంటాలకు సమీపంలోనే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మధ్యదళారీలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకుని నిలువునా దోచుకుంటున్నా అటువైపు కన్నెత్తి నాధుడే కరువయ్యారు. ప్రధానంగా జిల్లా పరిధిలోని ఆత్మకూరు(ఎం), మోటకొండూర్, మోత్కూరు, గుండాల, వలిగొండ,

2 లో..



## అదానీ అడుగు...!

# కులవృత్తులు ఇక కనుమరుగు..?

**అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై రచ్చ...!!**

**రూ. 100 కోట్ల విరాళం అందుకేనా..?**

వందలకోట్ల అంచనా వ్యయంతో నెలకొల్పాని నిర్ణయం జరిగిన ఒక పరిశ్రమ ద్వారా స్థానిక కులవృత్తులు ఇక కనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పలువురి అభిప్రాయం. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో బతుకులు చిద్రమే అవుతుంది. పరిశ్రమ స్థాపిస్తే చుట్టుపక్కల గ్రామాల్లో శబ్ద, వాయు, జల కాలుష్యం నేతన్నలు, గౌడన్నలు, మత్స్యకారులు, గొల్ల కురుమల ఉపాధిపై పిడుగు పడే అవకాశం ఉంది. సర్కారు నిర్ణయంపై స్తానికులు సంఘటమయ్యారు. ప్రజాభిప్రాయ సేకరణ కూడా అడ్డుకున్నారు.

2వ పేజీలో...

# ఫ్లోరైడ్..భూతం!

**నల్గొండపై మళ్లీ పంజా విసురుతోందా...?**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో 23 మండలాల్లో ప్రమాద ఘంటికలు**



ఫ్లోరైడ్ విముక్త రాష్ట్రనంగా ప్రకటించిన తర్వాత మళ్లీ నల్గొండపై ఫ్లోరైడ్ భూతం పడగ విప్పుతోంది. రెండేళ్లకిందట ఫ్లోరైడ్ ఫ్రీ స్టేట్‌గా భారత్ పార్లమెంట్ ప్రకటించింది. తాజాగా నిర్ణీత పరిమాణం కంటే ఎక్కువగానే నీటిలో ఫ్లోరైడ్ ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

నల్లగొండ బ్యూరో, ప్రభాతవార్త :

ఉమ్మడి నల్గొండ జిల్లా పేరు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లోకి ఎపుడో ఎక్కింది. ఈ రికార్డు ఏడు దశాబ్దాల కిందటే నమోదయ్యింది. అయితే అది ఓ సానుకూల అంశంలో కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్దేశించిన ప్రమాణాల కంటే ఎక్కువగా నీటిలో ఫ్లోరైడ్ శాతం ఉండడంతో ఈ రికార్డు నల్గొండ పేరున రికార్డయ్యింది. మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ పరిధిలోని బట్లపల్లి అనే గ్రామంలో భూగర్భ జలాల్లో 10 పిపిఎం (పార్ట్ పర్ మిలియన్) ఎక్కువే ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించి ఆ గ్రామం మొత్తాన్ని అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించారు. ఆ తర్వాత వివిధ అంతర్జాతీయ, జాతీయ సంస్థలు జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్యపై పనిచేశారు. ఫ్లోరైడ్ పీడనకు

2వ పేజీలో...

# మూసిని సుందరీకరణం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్

9వ పేజీలో...



# ధాన్యం కొనేదెన్నడో ..?

(మొదటి పేజీ తరువాయి..)

అడ్డగూడూరు, తదితర మండలాల్లో మధ్య దళారీ వ్యాపారులు రైతులను తూకాల్లో శఠగోపం పెట్టడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు క్వింటాకు రూ.400ల చొప్పున తక్కువగా కొనుగోలు చేస్తూ అన్నదాతలను ముంచుతున్నారు. వాస్తవంగా 368 కొనుగోలు కేంద్రాల్లో కనీసం 50 శాతం ప్రారంభించిన దాఖలాలు లేకపోయినప్పటికి 250 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు క్షేత్రస్థాయిలోని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు జిల్లా సివిల్‌సప్లై, జిల్లా సహకార బ్యాంకు అదికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నారన్న సంఘటనలు సైతం లేకపోలేదు. వాస్తవంగా కొన్ని మండలాల్లో ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోయినప్పటికి ప్రారంభించినట్లు జిల్లా అదికారులకు నివేదికలు పంపిస్తున్నా అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు కొరడా జులిపిస్తే తప్ప అక్రమంగా ధాన్యాలను తూకం వేస్తూ శఠగోపం పెడుతున్నా మధ్య దళారీలకు అడ్డకట్ట వేయలేని పరిస్థితి దాపురించింది. కాగా ... పోచంపల్లి, బీ.బీ.నగర్ మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొంత మంది రైతులు ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వం నిర్ధేశించిన మద్దతు ధరకు అమ్ముకుంటుం డడంతో కొంత ప్రయోజనం చేకూరుతుంది. అదే గుండాల మండలంలో ఏ ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో వేబ్రిడ్జిలకు సమీపంలో ఏర్పాటు చేసిన మధ్య దళారీ కొనుగోలు కేంద్రాల్లో అడ్డికి పావుశేరు అక్కడి రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఎన్నో వ్యయప్రాయాసాలను ఎదుర్కొని పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నా అధికార యంత్రాంగానికి పట్టింపులేకుండా పోయిన వాతావరణం కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించేలా క్షేత్రస్థాయిలో విరివిరిగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అటు తూకాల్లో, ఇటు మద్దతు ధరలో శఠగోపం పెడుతున్నా మధ్య దళారీ వ్యాపారులపై ఏ మేరకు కొరడా జులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)



శనివారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ హాస్పిటల్‌కి వస్తున్నారని వారి నమ్మకాన్ని నిజం చేసేలా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రభుత్వ హాస్పిటల్‌లో సేవలు అందించాలని సూచించారు. మాత శిశు సంరక్షణ కేంద్రం పరిశీలించి ప్రసవాలు రోజు వారీగా, నెలవారీగా ఎన్ని అవుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మాత శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే పేషంట్స్ వివరాలను అన్‌లైన్లో నమోదు చేయాలని సూచించారు. ప్రసూతి కొరకు తీసుకొచ్చిన ఆశ కార్యకర్తలతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఎమర్జెన్సీ చైల్డ్‌కేర్ సెంటర్‌ను పరిశీలించి తక్కువ బరువుతో పుడుతున్న బేబిలకు, పచ్చకామెర్లు వచ్చిన బేబీలకు, నెలలు రాకముందు పుట్టిన బేబీలకు అందిస్తున్న చికిత్సలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఊపిరితిత్తులలో నిమ్ముతో ఇబ్బంది పడుతున్న మరియన్నతో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఓపీ, ఐపీ రిజిస్టర్లు సిబ్బంది హాజరుకి సంబంధించిన రిజిస్టర్లని పరిశలించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి వైద్య సేవలు అందించాలని అన్నారు. రోగ నిర్ధారణ పరీక్షలు చేసే టి హబ్ సెంటర్‌ని, సెంట్రల్ డ్రగ్ సెంటర్, ఫార్మసి స్టోర్‌లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకొని అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని లేని వాటిని ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు. మందులు లేవు చెప్పకూడదని లోని వాటిని వెంటనే తెప్పించాలని అన్నారు. జిజి హెచ్ ఆవరణలో నిర్మిస్తున్న నూతన బిల్డింగ్‌ని కలెక్టర్ పరిశీలించారు. కూలీలను ఎక్కువగా ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలాగా కృషి చేయాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రశాంతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోరైడ్ భూతం...!

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ ఆవిర్భావం తర్వాత నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం కింద ఇంటింటికి కృష్ణా తాగునీరు ఇవ్వడం, మిషన్ కాకతీయ ప్రాజెక్ట్ కింద చెరువులను పునరుద్దరించి నీటితో నింపడంతో భూగర్భ జల మట్టాల పెరిగి ఫ్లోరైడ్ తగ్గిపోయిందన్న అభిప్రాయానికి వచ్చారు. ఈ మేరకు భారత పార్లమెంటులో దేశవ్యాప్తంగా గుజరాత్, ఉత్తరాఖండ్, తెలంగాణలను ఫ్లోరైడ్ ఫ్రీ స్టేట్స్ గా 2020 సెప్టెంబరులో ప్రకటించారు. దీంతో నల్గొండ ఇక ఫ్లోరైడ్ పీడ నుంచి బయట పడినట్లే అని అంతా భావించారు. కానీ, తాజా అధ్యయనాలు మాత్రం ఫ్లోరిన్ రక్కసి ఇంకా పొంచి ఉందని స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో గత ఏడాది చివరలో ఏర్పాటైన కొత్తప్రభుత్వం ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులు, ప్రధానంగా కొద్ది మొత్తం ఖర్చు పెడితే పూర్తయ్యి ఫలాలు అందించే అవకాశం ఉన్న ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. వీటిలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి.) ప్రాజెక్టు ఒకటి. రెండువారాల కిందట ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పురోగతిపై సాగునీటి శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సమీక్షకు సాగునీటి శాఖ అధికారులు నివేదికలతో హాజరయ్యారు. వీరి నివేదికల ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా మరో మారు ఫ్లోరైడ్ గుప్పిట చిక్కే అవకాశం ఉందన్న ఆందోళనను కలిగించే విషయాలు వెల్లడయ్యాయి. నకిరేకల్ నియోజకవర్గంలోని నార్కెట్‌పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో భూగర్భ జలాల్లో 10 పిపిఎం కంటే ఎక్కువగానే ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరిజిల్లాల పరిధిలో 73 మండలాలు ఉండగా 23 మండలాల్లో భూగర్భ జలాల్లో నిర్ణీత పరిమితి, పరిణామాల కంటే ఎక్కువ శాతం ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించారు. నార్కెట్‌పల్లి, మునుగోడు మండలాల్లోని గ్రామాల్లో 5 పిపిఎం కంటే ఎక్కువ ఫ్లోరైడ్ ఉన్నట్లునివేదికల్లో పేర్కొన్నారు.

### తగ్గినట్టే తగ్గి.. మళ్లీ దాడి...

జిల్లాలో నవంబర్ 2022 నాటికి యాభై శాతానికి ఫ్లోరైడ్ నిల్వలు పడిపోయాయని ప్రకటించి నిండా రెండేళ్లు నిండక ముందే తిరిగి ఫ్లోరైడ్ సమస్య తిరగబెట్టడంపై ఆందోళన వ్యక్తం అవుతుంది. ఫ్లోరిన్ సమస్యతో సతమతమైన 967 గ్రామాల సంఖ్య సున్నాకు చేరిందని నాటి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖకు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ చేసిన ప్రకటన ఇపుడు ఉత్తిదిగానే భావించాల్సి వస్తోందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. జిల్లాలో మిషన్ కాకతీయ కింద 142 చెరువులను కూడా పునరుద్ధరించారు. దీంతో భూగర్భ జల మట్టాలు బాగా పెరిగడంతో ఫ్లోరైడ్ తగ్గిందనుకున్నారు. ఇండియన్ నేచురల్ రిసోర్స్ ఎకానమిక్ అండ్ మేనేజ్‌మెంట్ (ఐఎన్‌ఆర్‌ఈఎమ్)జరిపిన సర్వేలోనూ ఫ్లోరైడ్ పెరిగినట్లు గుర్తించారు. ఈ సమస్య భారిన పడిన వారు జిల్లాలో 1108 గ్రామాల్లో 19 లక్షలుగా ప్రభుత్వ నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. వీరికి అన్ని రకాలుగా మద్దతుగా నిలిచేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లాలో 2013 నవంబరులోనే డిస్ట్రిక్ట్ ఫ్లోరైడ్ మానిటరింగ్ సెల్ (డిఎఫ్ఎమ్‌సి) ఏర్పాటయ్యింది. ఈ మండలాల్లో ప్రమాద ఘంటికలు వాస్తవానికి ఫ్లోరైడ్ సమస్య ఒక్క నల్గొండ జిల్లాకు సంబంధించింది మాత్రమే కాదు. దేశంలో 22 రాష్ట్రాల్లోని 125 జిల్లాలు ఫ్లోరైడ్ భూతం బారిన పడినవే. తాజా నివేదికల మేరకు... ఉమ్మడి నల్గొండ జిల్లాలో 23 మండలాల్లోని భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ శాతాలు పెరిగాయి. అధికారిక నివేదికల ప్రకారం డిండి, దేవరకొండ, చింతపల్లి, నాంపల్లి, మర్రిగూడెం, చండూరు, మునుగోడు నారాయణపూర్, కనగల్, గుర్రంపోడు, నల్గొండ, తిప్పర్తి, నార్కెట్‌పల్లి, చిట్యాల, కట్టంగూరు, చౌటుప్పల్, వలిగొండ, బీబీనగర్, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు తదితర మండలాల్లో భూగర్భ జలాల్లో 2 పిపిఎం నుండి 5 పిపిఎం వరకు ఫ్లోరైడ్ శాతం ఉన్నట్లు నివేదికల సమాచారం. జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఉపరితల జలాలు మాత్రమే మర్రిగూడెం మండలంలో తలపెట్టిన శివన్నగూడెం రిజర్వయారు పూర్తయ్యి అందుబాటులోకి వస్తే ఫలితాలు మెరుగు పడవచ్చు. ప్రధానంగా దేవరకొండ, మునుగోడు, నియోజకవర్గంలో శాశ్వత పరిష్కారానికి ఎస్.ఎల్.బి.సి. టన్నెల్ ప్రాజెక్టు పూర్తి కావాల్సిందే భూగర్భ జలాలను తాగునీటికి వినియోగించినన్ని రోజులు ఈ తిప్పలు తప్పేలా లేవు. ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్ హెచ్‌టి తెలుగు తో పేర్కొన్నారు. అయితే, ఫ్లోరోసిస్ లక్షణాలతో ఇటీవల కాలంలో ఒక్క శిశువు కూడా పట్టినట్లు ఒక్క కేసు కూడా రిపోర్టు కాకపోవడం ఒక్కటే సంతోషిచదగిన విషయమని అభిప్రాయపడుతున్నారు.

# అదానీ అడుగు...! కులవృత్తులు ఇక కనుమరుగు..?

**నల్గొండ బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

ఉమ్మడి నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని రామన్నపేటలో అదాని గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ప్రజాభిప్రాయం కూడా సేకరించిన అంబుజా సిమెంట్స్ వివాదాస్పదం అవుతోంది. నల్గొండ జిల్లా పచ్చని పొలాల మధ్య అదాని మంటలు పెడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి 1400 కోట్ల ప్లాంట్ తమకొద్దని నిరసన చెబుతున్నారు.

### ఎందుకీ వివాదం..?

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాష్ట్రాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టించాలని నాడు కొత్తగా ఏర్పాటైన టీఆర్ఎస్ (ఇపుడు బీఆర్ఎస్) ప్రభుత్వం ఒక పాలసీని తీసుకుంది. తెలంగాణకు తీరప్రాంతంల లేని కారణంగా ఏపీలోని క్రిష్ణా జిల్లా సరిహద్దుల్లోని కోదాడ, గుంటూరు జిల్లా సరిహద్దుల్లోని దామరచర్ల, జాతీయ రహదారిని, బీబీనగర్ నడికుడి ప్రధాన రైల్వేలైను ఆనుకొని ఉన్న చిట్యాల లేదా రామన్నపేటల వద్ద డ్రైపోర్ట్ నిర్మించాలని తలపెట్టింది. ఈ ప్రతిపాదనల్లో ఏపీ కార్యరూపం దాల్చకున్నా, రామన్నపేట మండల కేంద్రానికి సమీపంలో డ్రైపోర్ట్ నిర్మాణానికి అవసరమైన 365 ఎకరాల ప్రైవేటు భూమిని రైతుల నుంచి సేకరించింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో డ్రైపోర్ట్ ఏర్పాటు అంశం అటకెక్కింది. కానీ, 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాగ్రెస్ రామన్నపేట వద్ద సేకరించిన భూమిని అదాని గ్రూప్‌కు కేటాయించింది. తొలి ప్రతిపాదన మేరకు ఇక్కడ డ్రైపోర్టును నిర్మించాల్సి ఉండగా, కాలుష్యానికి ప్రధాన కారణంగా పేరున్న సిమెంటు ఫ్యాక్టరీ (అంబుజా బ్రాండ్ సిమెంట్)ని 70 ఎకరాలలో నెలకొల్పాలని నిర్ణయించుకోవడంతో వివాదానికి కారణంగా కనిపిస్తోంది.

### పచ్చని పంట పొలాలు బీళ్లుగా మారాలా...?

డ్రైపోర్టు నిర్మాణమంటే తమ భూములు ఇచ్చామని, ఇపుడు సిమెంటు ఫ్యాక్టరీ అంటే ఎందుకు అంగీకరిస్తామని రామన్నపేట సమీప 12గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రామన్నపేట మండలం పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో పన్నెండు గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేయబోయే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ప్రభావితం అవుతున్నాయి. తాజాగా తలపెట్టిన ఫ్యాక్టరీ మూసీ నదికి కేవలం 14 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. ఇప్పటికే మూసీ కాలుష్యంతో సతమతమవుతున్న రైతులు, పులిమీద పుట్రలా మరో ఫ్యాక్టరీ వెదజల్లే కాలుష్యాన్ని తట్టుకోవడానికి సిద్దంగా లేదు. ఈ కారణంగానే సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన ప్రజాభిప్రాయ సేకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టగా ప్రజలు తిరగబడ్డారు. బుధవారం రామన్న పేటలో ఈ మేరకు యాదాద్రి భువనగిరిజిల్లా అధికార యంత్రాంగం, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (టీజీపీసీబీ) అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్టరీ ఏర్పాటు కాకుండా చూస్తామని ఈ ప్రాంత రైతులకు మద్దతుగా వచ్చిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రజాభిప్రాయాన్ని అడ్డుకునేందుకు వెళ్లాలనుకున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, రవీంద్ర కుమార్ లను హౌజ్ అరెస్ట్ చేశారు. డ్రైపోర్ట్ స్థానంలో సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అదాని గ్రూప్ రామన్నపేట ప్రాంతంలో డ్రైపోర్టు నిర్మిస్తామని 2020లో భూసేకరణ చేసింది. కానీ ఆప్రభుత్వ సమయంలో అడుగు ముందుకు పడలేదు. డ్రైపోర్టు నిర్మాణం అటకెక్కింది కానీ, తాము సేకరించుకున్న భూమిని వినియోగించుకోవాలని కొత్త ప్రభుత్వంతో సంప్రదింపులు చేసింది. అదాని చేతుల్లోకి వచ్చిన అంబూజా సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని నిర్ణయించుకుంది. కానీ, ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనుకుంటున్న ప్రాంతంలో సిమెంట్ ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకు సున్నపు రాయి నిల్వలు లేవు. కానీ ఇక్కడ తాము 6 మిలియన్ మెట్రిక్ టన్నుల సిమెంటును ఉత్పత్తి చేస్తామని అంబుజా పేర్కొంటుంది. నెల రోజుల కిందటే ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించి గ్రామపంచాయితీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రామన్నపేటను అనుకొని ప్రధాన రైల్వేలైన్ ఉండడం వల్ల గూడ్స్ రైళ్ల ద్వారా ముడి సరుకు తెచ్చుకొని మిక్సింగ్ ద్వారా సిమెంటును ఉత్పత్తి చేస్తామని అదాని గ్రూప్ నమ్మబలుకుతోంది.

రూ. 100 కోట్ల విరాళం అందుకేనా..?

మరోవైపు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కొత్త వాదనను తెరపైకి తెచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీకి ఇటీవల అదాని రూ. 100 కోట్ల విరాళం అందజేశారు. రామన్నపేట వద్ద పారిశ్రామిక అవసరాల కోసం సేకరించిన భూమిలో కనీసం 65 ఎకరాలు వాడుకొని సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే ఈ విరాళం ఇచ్చారన్న విమర్శలను ఈ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. రామన్నపేట, కొమ్మాయి గూడం ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న కాలుష్య కారక సిమెంటు ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని, ఈ ప్రాంత ప్రజలు, రైతులకు మద్దతుగా పోరాటాలు చేస్తామని చెబుతున్నాయి.

# మూసీ ప్రక్షాళనకు ప్రజలు ప్రతిపక్ష కుట్రలు తప్పి కొట్టాలి

### సిఎం రేవంత్‌రెడ్డి చేపటిటన మూసీ పునర్జీవానికి మద్దతు ఇద్దాం : : ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం



*బీబీనగర్, అక్టోబర్ 26 పభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన మూసీ పునర్జీవనానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై మద్దతు ఇచ్చి ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మూసీ పునర్జీవనంపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో శనివారం మూసీ పరివాహణ ప్రాంతమైన పిల్లాయిపల్లి, మక్తా అనంతారం మూసీ బ్రిడ్జీ వద్ద రైతులకు, కుల వృత్తులు, ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్య క్రమానికి ఎంపీ, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశంలు హాజరయ్యారు. అంతకు ముందు పిల్లాయిపల్లి నుంచి దాదాపు మూడు కిలో మీటర్ల రైతులు, కులవృత్తులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. మూసీ నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ కాలేశ్వరం ప్రాజెక్టుకు డిపిఆర్ లేకుండా కట్టి ఆగం చేశాడన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశా డన్నారు. మూసీ నదిని పిపిసి ప్రైవేటు పబ్లిక్ ప్రాపర్టీ ద్వారా ప్రక్షాళన చేసి నదికి ఇరువైపులా షాపింగ్ మాల్స్ కట్టాలి అనే ఉద్దేశంతో సిఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజల కడుపు గొట్టే విధంగా కార్యక్రమాలను చేస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. హైద్రాబాద్- రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల యెక్క మురికి నీళ్ల కష్టాల్ని తీర్చాలని మూసీ నది మీద ఉన్న ప్రజలు, చేతి వృత్తుల వారు ఇతరులు మురికి కూపంలో ఉంటున్నారు.ప్రధాని మోడీ గంగా నది ప్రక్షాళన చేస్తే గొప్ప.. మా ప్రభుత్వం మూసీ నది ప్రక్షళన చేస్తే తప్పా అన్నారు. మీ అయ్య కేసిఆర్ ఏ రైతులకు చెప్పి కాళేశ్వరం కట్టాడు కేసిఆర్.. దక్షణ కొరియా రాజదాని సియోల్ నగరంలో ఉన్న నదులు వాటి ప్రక్షళన చేసిన విధానం, వేస్ట్ చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి తదితర వనరుల పునర్వినియోగంపై అక్కడి రివర్ ఫ్రంట్ అదికారులతో చర్చలు సమావేశం చేశారన్నారు. పర్యావరణంపై చెడు ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగం లోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సియోల్‌లో వినియోగిస్తున్నా రన్నారు. సియోల్ నగరం నడిబొడ్డు నుంచి ప్రవహించే చెంగిచియాన్ నది హైద్రాబాద్ మధ్యలో ప్రవహించే మూసీ నదిలా ఒకప్పుడు మురికి మయంగా ఉండేది. ఆ నదికి పునర్జీవం పోశారు. నేడు మూసీ నదిని సైతం అదే తరహాలో ప్రక్షళన చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. నాడు మూసీ నదికి ఉన్న పరిస్థితి ఏమిటో మన తండ్రులకు తాతలకు తెలుసు. వెనుకటి రోజులోల ఈ మూసీ నది నీళ్ల తాగే వాటర. అల్లాంటి మూసీ నది నీళ్లను నేడు మూగ జీవాలు కూడా తాగే పరిస్థితి లేదన్నారు. మూసీ నది పరివాహణ ప్రాంతంలో పండినటువంటి పంటలను అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న గొర్రెలు, బర్రెలకు సంతాప ఉత్పత్తి సైతం తగ్గిపోయిందన్నారు. ఇలాంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందా మన్నారు. భావా తరాలకు రక్షణగా ఉందాం.. కాపాడుకుందాం.. నాటి మూసీ నది తరహాలో నేటి మూసీ నదిని ప్రక్షళన చేసే దిశగా ప్రభుత్వం సాగుతుందని, అందుకు మద్దతుగా ప్రతి ఒక్కరం నిల్చుని సిఎం రేవంత్‌రెడ్డికి అండగా ఉందామన్నారు.

**మూసీ నది పక్షళన నెరవేరుతుంది : ఎమ్మెల్యే కుంభం..**

మూసీ నది ప్రక్షళన సిఎం రేవంత్‌రెడ్డితో నెరవేరుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షళనకు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. మూసీ ప్రక్షళన చేస్తున్న సిఎంకు ఈ ప్రాంత ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యర్కమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుదీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.సంజీవరెడ్డి, నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పంజాల రామాంజనేయులు, వజ్రష్ యాదవ్, సుదీర్‌రెడ్డి, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, పోతంశెట్టి వెంటకేశ్వర్లు, రవికుమార్, ప్రమోద్ కుమార్, సుర్కంటి సత్తిరెడ్డి, అచ్చయ్య గౌడ్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్, దేవిసింగ్, పెంటయ్య, రఘునందన్, నర్సింహారెడ్డి, నిఖిల్‌రెడ్డి, ఐలయ్య, శంకరయ్య తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త*

జుప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంకిరెడ్డిగూడెం, పంతంగి, గుండ్లబావి గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సిఇఓ రమేష్, డైరెక్టర్లు సాయిలు, పద్మ, చీరిక సంజీవరెడ్డి, మల్లేశం, సత్యం,



రమేష్, సాయి, బాలరాజు, ధర్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీను, దేవేందర్, శ్యామ్, బీమిడి వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, శాగ అంజిరెడ్డి, శాగ మల్లారెడ్డి, నర్సి రెడ్డి తదితరులున్నారు.

# అనాధశ్రమంలో పండ్ల పంపిణీ

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బర్కత్ గూడెం అనాధ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీని ఆర్‌ఎంపీ వైద్యులు బాబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమార్తె చెరుకు శృతి పుట్టినరోజు సందర్భంగా మునగాల మండలం ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముంత లింగయ్య, సంగిశెట్టి రాము, కుందూరు అప్పారావు, వల్లోజు సతీష్, వల్లోజు నవీన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ విద్యార్థుల ఇండ్రస్టియల్ విజిట్

**కోదాడ ప్రభాతవార్త:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శనివారం నాగార్జున సాగర్ హైడల్ పవర్ స్టేషన్‌ను సందర్శించారు. విద్యుత్ ప్రాధాన్యత ఉత్పత్తి విధా నాల గురించి డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ప్రసన్న కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ మౌనిక విద్యార్థులకు వివరించారు. ఈ విజిట్‌లో కళాశాల సీనియర్ అధ్యాపకులు శివప్రసాద్, నాగన్న, ప్రత్యూష విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విజిట్‌లో పాల్గొన్న విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జున్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.గాంధీ, విభాగాధిపతి డాక్టర్ మొహమ్మద్ ఏజాజ్‌లు అభినందించారు.



## నేరాలు-దారుణాలు

# అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న గోవుల వాహనం పట్టివేత

*మునగాల ప్రభాతవార్త:*





అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న గోవుల వాహనం పట్టివేసిన సంఘటన మండల పరధిలోని తాడ్వాయి స్టేజి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 65వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీలు చేస్తుండగా టీఎస్ 29 టీవీ 3427 నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనాన్ని ఆపడంతో డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోయాడని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 13 గోవులు ఉన్నాయని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ గోవులను అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా కోదాడ నుండి హైదరాబాద్‌కు కబేలాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని స్టేషన్ తీసుకొచ్చి గోవులను గోశాలకు తరలించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కేతేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:*



విజయవాడకు చెందిన షేక్ భాషా అను వ్యక్తి తన అశోక్ లేలాండ్ ఆటోను తీసుకొని హైదరాబాద్‌కు వెళుతుండగా మార్గం మధ్యలో ఉప్పులపాడు గ్రామ శివారు లిటిల్ విలేజ్ హోటల్ యూటర్న్ దగ్గరకు రాగానే వెనుకనుండి ఏపిఎస్ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అట్టి ఆటోను ఢీకొనడంతో ఆటో నడుపుతున్న షేక్ భాషా అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతుడు వయస్సు 34, నివాసం కంకిపాడు గ్రామానికి చెందినవాడని తెలిపారు. తదుపరి అట్టి మృతదేహాన్ని నకిరేకల్ మార్చ్వురికీ తరలించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేసి తన బంధువులకు అప్పగించామని కేతేపల్లి ఎస్ఐ తెలిపారు.

# తాటిచెట్టుపైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బద్దం జంగయ్య(48) రోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కుతుండగా, శనివారం మోకు జారి కింద పడిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. గీత కార్మికుడిని ఆదుకోవాలని పలువురు గీత కార్మిక సంఘం నాయకులు కోరారు.

# యాదగిరిగుట్టలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట కొండపైన శనివారం వికారాబాద్‌కు చెందిన నటరాజ నృత్య అకాడమీ వారిచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అత్యంత ఆకట్టుకుంది. స్వామివారి చరిత్రను ఆధ్యాత్మిక వైభవాన్ని తెలియజేస్తూ నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమం భక్తులను అలరించింది. స్వామివారి ఆవిర్భావం స్వామివారి యొక్క గొప్పతనం యాదగిరిగుట్ట చరిత్ర మహత్యాన్ని తెలియజేసేలా నృత్య ప్రదర్శన అత్యంత భక్తి భావాన్ని పెంపొందించేలా కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున ఈ నృత్య ప్రదర్శనను తిలకించి హర్షధ్వానాలు తెలియజేశారు. వికారాబాద్‌కు చెందిన నటరాజ నృత్య అకాడమీకి చెందిన కళాకారులు ఈ నృత్య ప్రదర్శనను ఎంతో హృద్యంగా, ఆకర్షణీయంగా, కళాత్మకంగా ప్రదర్శించారు. నృత్య ప్రదర్శన అనంతరం వారిని దేవస్థానం అధికారులు అభినందించి ప్రశంస పత్రాన్ని, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# బ్రిడ్జిపై కరెంటు తీగలు తొలగించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడండి

మునగాల ప్రభాతవార్త:

మండల పరిధిలోని గణపవరం వద్ద నిర్మించిన నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన బ్రిడ్జి ఎత్తుగా ఉండటంతో దానిపైన ఉన్న 11 కెవి, ఎల్‌టి లైన్ వల్ల ప్రమాదంగా ఉందని, వెంటనే ఆ లైన్ హైట్ లేపడం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బ్రిడ్జిపై ఉన్న కరెంటు లైన్‌ను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రయాణికులకు భయంతో వెళ్ళవలసి వస్తుంది, కేవలం నాలుగు మీటర్ల ఎత్తులో గల కరెంటు లైన్లు ప్రమాదంగా ఉన్నవని, తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వరి కోతల సీజన్ ప్రారంభం కావడంతో ధాన్యాన్ని ట్రాక్టర్లపై తీసుకు వెళ్ళేటప్పుడు ఈ కరెంటు తీగలు ప్రమాదంగా మారాయని అన్నారు. రైతులు ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా కరెంటు అధికారులు విన్నవించిన కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తక్షణమే గణపవరం బ్రిడ్జిపైన ఉన్న కరెంటు లైన్ తొలగించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో



గణపవరం నుండి తిమ్మారెడ్డి గూడెం వరకు నడిరోడ్డు మీద కరెంటు స్తంభాలతో ప్రయాణికులు యాక్సిడెంట్లుకు గురవుతున్నారని అధికారులకు అనేకసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే బ్రిడ్జిపై వెళ్లేటప్పుడు ప్రయాణికులకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ

చిలుకూరు, అక్టోబర్ 26 (ప్రభాతవార్త) :



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక తనిఖీ 14వ విడత శనివారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సదర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సెక్రెటర్లు గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ కూలీల పని దినాల వివరాలను ఆడిట్‌లో చదివి వినిపించారు. ఈ మేరకు 2023 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2024 మార్చి 31 వరకు ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులకు ఖర్చు చేసిన 4 కోట్ల 34 లక్షల 38 వేల 34 రూపాయలకు మండల స్థాయి సోషల్ ఆడిట్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా 26 వేలు పినాల్టిలు, 66 వేలు రికవరిలు చేయాలని సంబంధిత వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడీ శిరీష, ఎవివో లింగారెడ్డి, ఎంపిడివో గిరిబాబు, డిఇ శ్రీనివాస్, ఆశా, లచ్చిరామ్ ఎపివో నిర్మల పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి

చిలుకూరు, అక్టోబర్ 26 (ప్రభాతవార్త) :



రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలిరైతు రక్ష కోఆర్డినేటర్ నాగ చారి అన్నారు. మండలకేంద్రంలో శనివారం రైతులకు విద్యుత్ మోటర్‌ను సెల్‌పోన్ ద్వారా ఎలా వినియోగించుకోవాలో అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరపరా మోటర్‌కు రావడాన్ని పోవడాన్ని కరెంట్ లో వోల్టేజ్ సమస్యను మోటర్ల తలెత్తే ఇతర సమస్యలను సెల్ పోన్ ద్వారా సమాచారాన్ని మెలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాదాసు రాజు, వెంకట్, గోపి, గోగుల వీరభద్రం, బెల్లంకొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

నడిగూడెం,అక్టోబర్26,(ప్రభాతవార్త) :

కొంతకాలంగా కొత్తరేషన్‌కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నందున వెంటనే మంజూరు చేయాలని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తరేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. దరఖాస్తులు చేసి యేండ్లు గడుస్తున్నా కొత్త రేషన్‌కార్డులు మాత్రం జారీ కావడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్‌కార్డు తప్పనిసరి అయినందున అధికారులు అర్హులందరికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని నాగరాజు కోరారు. గతంలో అధికారులకు ప్రభుత్వానికి విన్నవించినప్పటికి నేటికి ప్రయోజనం కలగలేదని అన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు.

## నూతన కమిటీ ఎన్నిక

కోదాడ టౌన్,(ప్రభాతవార్త):

మినీ లారీ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కే నయీం నర్రా శేషులతో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నయం మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవర్లు తమ కుటుంబాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించుకోవాలని సూచించారు. ప్రధానంగా లారీ నడిపే సమయంలో ఎలాంటి మత్తు పదార్థాలను తీసుకోకుండా ప్రమాద రహితంగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. డ్రైవర్లు తమ ప్రయాణంలో అభాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. మినీ లారీ అసోసియేషన్ అభివృద్ధికి పూర్తి సహకారాన్ని నూతన కార్యకవర్గం అందిస్తుందని తెలిపారు.

## గ్రంధాలయాల అభివృద్ధి కృషి చేయాలి

కోదాడ టౌన్,(ప్రభాతవార్త):



గ్రంధాలయాల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చంద్రరావు సూచించారు. స్థానిక పెన్షనర్ భవనంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విజ్ఞాన గనులైన గ్రంథాలయాలను అభివృద్ధి పరచాలన్నారు. గ్రంథాలయాల ద్వారా అనేక మంది విజ్ఞానం పొందడంతో పాటు యువత ప్రభుత్వ ఉద్యోగాల సైతం సాధించిన విషయం తెలిసి లేదన్నారు. నూతనంగా జిల్లా గ్రంథాలయ అభివృద్ధి అధ్యక్షులుగా ఎన్నికైన వంగవీటి రామారావును విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాఠెల్ల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి అధ్యక్షులు ముత్తువరపు పాండురంగారావు పాల్గొన్నారు.

## గతంలో పనిచేసిన వారిని నియమించాలి



**మునగాల ప్రభాతవార్త:** గతంలో పనిచేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ఉద్యోగుల స్థానంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని బీజేపీ నాయకుడు కేతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇప్పటివరకు పని చేస్తున్న ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నోటిఫికేషన్‌ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య ఉద్యోగ భద్రత అనుభవజ్ఞులైన కార్మికులపై ఔట్‌సోర్సింగ్ ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు.




## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నడిగూడెం,అక్టోబర్26,(ప్రభాతవార్త) :

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ సీనియర్ నాయకురాలు నూనె సులోచన కోరారు. శనివారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఆరు గ్యారెంటీలు ముందుకు సాగడం లేదని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్, టీఆర్ఎస్ రెండు ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ, తదితర పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు.

## నిరుపయోగంగా కమ్యూనిటీ భవనం

నడిగూడెం,అక్టోబర్26,(ప్రభాతవార్త) :



మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కొంతకాలంగా నిరుపయోగంగా ఉంది. నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో భవనం వినియోగం రావడం లేదు. ల్యాబ్ వరకే నిర్మించారు. విద్యుత్ పనులు నిలిచిపోయాయి. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిగావించి వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు. కమ్యూనిటీ హాల్‌లో లైబ్రరీ ఏర్పాటు చేస్తే యువకులు, విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుంది. విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. అధికారులు స్పందించి కమ్యూనిటీ భవనాన్ని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కోదాడ ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవరం సహకార సంఘ పరిధిలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, సంఘ చైర్మన్ నలజాల శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించా లన్నారు. రైతులకు సరియైన మద్దతు ధర లభిస్తుందన్నారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, బ్రహ్మయ్య, సీతారాం రెడ్డి, వెంకటాచారి, వ్యవసాయ అధికారిని రజిని, రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధానంలో అన్నదానం

**కోదాడ ప్రభాతవార్త:** అనంతగిరి మండల కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్ప సన్నిధిలో నిత్య అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన 13వ రోజు అయిన శనివారం 650 మంది అయ్యప్పలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మకర జ్యోతి వరకు ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, గాదం లింగయ్య, నల్లచర్ల రామకృష్ణ, గవిని రామకృష్ణ, గాదం శ్రీను, సిహెచ్.రామకృష్ణ, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, దండు రమేష్, గరిడేపల్లి ఉపేందర్‌లు, అయ్యప్పలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాటంలో పోరాడింది భారత కమ్యూనిస్టు పార్టీ






## సిపిఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయాలి
## నల్లగొండలో డిసెంబర్ 30న బహిరంగ సభ
## పల్లా వెంకటరెడ్డి సిపిఐ జాతీయ సమితి సభ్యులు

**నల్లగొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** దోపిడి లేని వ్యవస్థ కోసం సమ సమాజ స్థాపన కోసం నాడు స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగంలో నిలిచి పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి అన్నారు. సిపిఐ వంద సంవత్సరాల సందర్భంగా శనివారం స్థానిక మగ్దూం భవన్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ శతవార్షికోత్సవ రాష్ట్ర ప్రారంభ సభ సన్నాహాక సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి పల్లా వెంటరెడ్డి ముఖ్యతిధిగా హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీని కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించి బ్రిటీష్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాడి ఎన్నో నిర్బంధాలను కుట్రను జైలు జీవితాలను ఎదుర్కొని త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో దొరలు, భూస్వాములకు, వ్యతిరేకంగా వెట్టిచాకిరి విముక్తి కోసం, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం నడిపి 4500 మంది అమరత్వంతో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి వేలాది గ్రామాలను రజాకార్ల కబంధాస్త్రాల నుండి విముక్తి కలిగించిందన్నారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేయాలని దశాబ్దాల కాలంగా జిల్లా ప్రజలను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ మహమ్మారి నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిందన్నారు. దేశంలో సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలలో అడుగుపెడుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 30వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రారంభ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకుల ఉజ్జిని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లొడంగి శ్రవణ్ కుమార్, భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




# బీజేపీతోనే పేద ప్రజలకు న్యాయం

*కట్టంగూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :*



కట్టంగూరు మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నకిరేకల్ సభ్యత్వ ప్రభారీ కడియం రామచంద్రయ్య, నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకొని నరేంద్రమోదీ పాలనకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కోమటి భాస్కర్, పజ్జూరి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నీలం నాగరాజు, యువమోర్చ మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు, బూత్ అధ్యక్షులు పర్నె సంతోష్‌రెడ్డి, దండు భాను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర సందర్శనలు పరిశోధనకు ఆలంబన

## డా।। బెల్లి యాదయ్య

*కట్టంగూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :*

కళాశాలలో రోజువారీ తరగతులతో పాటు క్షేత్ర సందర్శనలు చేయడం ద్వారా విద్యార్థుల్లోని పరిశోధనాసక్తిని మేలుకొల్పవచ్చునని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా।। బెల్లి యాదయ్య అన్నారు. శనివారం కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం, అయిటిపాముల గ్రామాలలో కళాశాల సైన్సు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ క్షేత్ర సందర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి ఎప్పుడు రైతుకు నష్టం చేయదని, అవగాహన లేకుండా అత్యాశతో కూడిన విధానాలను వ్యవసాయంలో అనుసరిస్తున్నందున్నే రైతులు నష్టపోతున్నారని, వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకుంటూ నవీన పద్ధతుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వ్యవసాయాన్ని అత్యంత లాభసాటి మార్చవచ్చునని అన్నారు. క్షేత్ర సందర్శనకు రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన ఉద్యానాధికారి రావుల విద్యాసాగర్ పంటల యాజమాన్య పద్ధతులు, వివిధ రకాల పూలు పండ్లు కూరగాయ మొక్కల పెంపకం, డ్రిప్ ఇరిగేషన్, పాలీ హౌజ్ సాగు, వ్యవసాయ సరస్సుల నిర్వహణ, శీతల గిడ్డంగులు, నిమ్మకాయ గ్రేడింగ్ యంత్రాల పనితీరు, సోలార్ డ్రైయ్యర్స్, అగ్రి ప్రొడక్ట్స్ ప్రాసెసింగ్‌లను విద్యార్థులకు వివరించారు. సభా కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఎం. నాగు, అధ్యాపకులు అనుసంధాన కర్తగా వ్యవహరించగా, అయిటిపాముల ఎఫ్‌పిఓ సైదమ్మ అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, శ్రీనివాసాచారి, శంకర్, శివశంకర్, నర్సింహా చారి, శివశంకర్, శ్రీను సతీష్,కార్యాలయ సిబ్బంది సయ్యద్, కార్తీక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి నిధులతో వీధిలైట్లు మంజూరు

*చండూరు రూరల్,26అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మండలం ఉడుతలపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పని చేయని వీధిదీపాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఎంపి నిధులతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కొత్త వీధిలైట్లు మంజూరు చేయడం జరిగింది. వీధిలైట్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే , ంపిలకు గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట తులసయ్య,సిలుముల రమేష్, కావలి మల్లయ్య ,కావలి సురేష్, పుల్కరం మారయ్య, గంటెకంపు ముత్యాలు, కావలి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*కోదాడ ప్రభాతవార్త:*

యాదవుల సంస్కృతిలో భాగమైన సదర్ సమ్మేళనాన్ని దీపావళి పర్వదినం సందర్భంగా తొలిసారిగా కోదాడలో నిర్వహిస్తున్నామని, ఈ సమ్మేళనంలో అధిక సంఖ్యలో యాదవులు పాల్గొని విజయవంతం చేయాలని సదర్ సమ్మేళన గౌరవ అధ్యక్షుడు చిన్న శ్రీశైలం యాదవ్ కోరారు. శనివారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవుల సంస్కృతిలో భాగమైన సదర్ సమ్మేళనంలో సంప్రదాయంగా దున్నపోతుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ సదర్ సమ్మేళనం యాదవుల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమ్మేళనానికి ప్రతీక అన్నారు. హైదరాబాద్‌కు పరిమితమైన ఈ సంస్కృతిని తొలిసారిగా కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు విస్తరించడం ఆనందంగా ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా జరిగే ఈ సదర్ సమ్మేళనంలో అధిక సంఖ్యలో యాదవులతో పాటు ఇతర కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సదర్ సమ్మేళన కమిటీ చైర్మన్ ఎన్.ఎం.శ్రీకాంత్ యాదవ్, అధ్యక్షుడు బోల్లం సిద్ధు యాదవ్, కోఆర్డినేటర్ బత్తుల కిట్టు యాదవ్, మర్ల వీరబాబు యాదవ్, జక్కుల నరేందర్ యాదవ్ పాల్గొన్నారు.



# కబడ్డీ పోటీలకు ఎంపిక

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



నల్లగొండ ఎస్‌జిఎఫ్ డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలకు నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.శనివారం నల్లగొండ ఎన్‌జి కళాశాల మైదానంలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ డివిజన్ స్థాయి అండర్ 14, అండర్ 17 బాలుల మరియు బాలికల కబడ్డీ పోటీలలో పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభను క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించడంతో పాటు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.అండర్ 17 బాలుర విబాగంగలో కొత్తూరి చరణ్, అండర్ 14 విభాగంలో భాషపాక లోకేష్, బాలికల విబాగంలో అండర్ 17లో పేక మాలతి, అండర్ 14లో ఒగ్గు కావ్యశ్రీ, వర్రెగాయత్రి, నడింపల్లి జ్యోష్న, దండుగుల అనురాధ, ఆర్య షణ్ముకిలు ఎంపికయ్యారు.జిల్లా జట్టుకు ఎంపికైన బాల బాలికలను పాఠశాల ప్రధానోపాద్యాయులు డి.రాములు అభినందించారు, పి.డి.రామస్వామిని కూడా అభినందించారు.ఈ విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన బడుగుల లింగయ్య యాదవ్

**కేతేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కొర్లపాడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గొడ్డేటి సోమమ్మ కుటుంబాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మరియు కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు లింగయ్య వెంకటయ్య, శ్రీనివాస్‌ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## మూడు ఉద్యోగాలు సాధించిన నిరుపేద విద్యార్థి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 26:*



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తరి నరేష్ ఒక సంవత్సరం వయస్సులోనే తన తండ్రి పెద్దవూర మండలం తెప్పల మడుగు గ్రామానికి చెందిన శ్రీనయ్యను కోల్పోవడంతో అతని తల్లి అంజమ్మ దిక్కుతోచని స్థితిలో తన అమ్మ ఇల్లు అయిన చల్మారెడ్డిగూడెంకు వచ్చి అక్కడే నివసిస్తూ కూలీ నాలీ చేసుకుఏంటూ నరేష్‌ను చదువుకు ప్రోత్స హించింది. నరేష్ 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చల్మారెడ్డి గూడెంలోని ప్రాథమిక పాఠశాలలో, 6 నుంచి 10 వరకు జెడ్‌పీహెచ్‌ఎస్ చల్మారెడ్డిగూడెం అనంతరం భద్రాచలంలోని గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాల్‌టెక్నిక్‌లో సివిల్ ఇంజనీర్ డిప్లామా, హైదరాబాద్ సీబీఐటీలో బిటెక్ పూర్తి చేసి ఎలాంటి కోచింగ్ లేకుండా మూడు ఉద్యోగాలను సాదించాడు. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ హైదరాబాడ్‌లో ఏఈఈగా ఉద్యోగంలో చేరి ఈఉద్యోగంతో పాటు పాల్‌టెక్నిక్ లెక్చరర్‌గా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్విస్ కమీషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజయం సాదించి అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు. మూడు ఉద్యోగాలు సాధించిన నరేష్‌ను పలువురు అభినందిస్తున్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత: ఎస్.ఐ.

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 26:*



మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యతసాధించవచ్చని హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో నిర్వహించిన హరిత హారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పర్యావరణ సంరక్షణ, మొక్కల పెంపకంపై ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. నాటిన ప్రతి మొక్క భవిష్యత్ రాలకు ఎంతో మేలు చేస్తుందని సూచించారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా పాఠశాల అవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దేశ్ ముఖ్ గ్రామంలోని మాత్మ గాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ జిల్లాస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అండర్ సెవెంటీ విభాగంలో మూడు కిలోమీటర్లు 1500 మీటర్ల విభాగంలో మొదటి విజయతగా గణేష్, 200 మీటర్ల విభాగంలో గోవర్ధన్, క్యారం ద్వితీయ విజయతగా రిషి, స్వాతిక్, షార్ట్ పుట్‌లో మూడో విజయతగా మణికంఠ, చదరంగము ద్వితీయ విజయత భాను, 1600 మీటర్ల రామకృష్ణ, ఉద్యోగ విజయత హేమంత్ బహుమతులు విజయం సాధించడం జరిగింది. ఉత్తమ పదవి కనబరిచిన విద్యార్థులను పీఈటీలు హేమంత్ కుమార్, సతీష్, ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, శ్వేత, అభివందనాలు తెలియజేశారు.

## కూలీ పనులనుండి తిరిగివస్తూ ప్రమాదానికి గురైన కూలీలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త*





కుటుంబ పోషణకు పొద్దుగూకేదాకా పత్తి చేలలో పని చేసిన కూలీలు తిరిగి తమ గృహాలకు చేరుకునే సమయంలో ప్రమాదవశాత్తు రోడ్డుప్రమాదానికి గురై గాయాలపాలయ్యారు పత్తి కూలీలు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని యల్లారెడ్డిగూడెం రెవెన్యూ పరిధిలోని శేరుబావిగూడెం గ్రామంలో పత్తి చేలలో పని ముగించుకున్న రైతుకూలీలు ట్రాక్టర్‌లో తిరుగు ప్రయాణంలో నార్కట్‌పల్లి అద్దంకి జాతీయరహదారిపై మూలమలుపు వద్ద చెన్నై నుండి వస్తున్న లారీ వెనుకనుండి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ వెనుక భాగంలోని తొట్టిలో ఉన్న దాదాపు 30 మంది కూలీలు ప్రమాదానికి గురయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక కామినేని ఆస్పత్రికి, నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం అమ్మవారిని నూతనంగా నిర్మించిన దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. అనంతరం పుణ్యా వచనం, అగ్నిప్రవేశం, ఎల్లమ్మ హోమమును నిర్వహించారు. ఈ సందర్భంగా జలాధివాసం, దాన్యాదివాసాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు పెద్ది శశిధర్ శర్మ, త్రిదండపాణి సింహాద్రి, కిషోర్, హరిదాసు, పాంగల బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గౌరీనాథ్, గురు శ్రీశైలం, రాళ్ల బండి సుగ్రీవ చారి, జాగిల్లపురం సతీష్, గుంటి శ్రీశైలం, జూపల్లి కనకరాజు, దేశపాండ్య బాలయ్య, అల్వాల నరసింహులు, అల్వాల వెంకటేష్, పాంగల బాలస్వామి, మంత్రి రామచంద్రం, ఫతేపురం మహేందర్, గుంటి కృష్ణ, దాసరి గురవయ్య, జూపల్లి పాండు పాల్గొన్నారు.

## సామాన్యుడి నడ్డి విరుస్తున్న నిత్యావసర ధరలు

*గరిడేపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త*

దేశంలో నిత్యావసర ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి అని గరిడేపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యస్‌కె.యాకూబ్ అన్నారు. శనివారం తహసిల్దార్‌కార్యాలయం ముందు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం తమ స్వార్ధ రాజకీయాలకు కొమ్ముకాస్తూ స్వలాభం కోసం మాత్రమే రాజకీయాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క సామాన్యుడు ఆకలితో పస్తులు ఉంటుంటే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిత్యావసర ధరలు పెరిగి పండగ పూట కూడా పేద ప్రజలు పస్తులు ఉంటున్నారని, కేవలం కేంద్ర ప్రభుత్వం ధరల విషయంలో పట్టించుకోవటం లేదని పేదరికంలోనే సామాన్యుడి జీవితం గడిచి పోతుందని అన్నారు. కులం, మతాల మీద మాట్లాడే నాయకులు పేద ప్రజల జీవితాల గురించి మాట్లాడకపోవడం దురదృష్టకరం అన్నారు. కుళ్లు రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం డిప్యూటి తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి శ్రీనివాస్, దోసపాటి భిక్షం, మ ఒడవ సైదులు, సారెడ్డి పాపిరెడ్డి, వీరరాఘవులు, వీరస్వామి, లక్ష్మయ్య, పెంటయ్య, శ్రీనివాస్, జానీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపురం, వెంకటాపురం, దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాణ్యమైన వడ్లను అమ్మి నాణ్యమైన ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మదార్ గౌడ్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎన్ఎఫ్సీ సమస్త చైర్మన్ డాక్టర్ కమల్ కపూర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం గొల్లగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎన్ఎఫ్‌సి సంస్థలోనిగిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, టై బెల్టులు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేమందరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం మంచి స్థానంలో ఉన్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుందని, మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులు దానిని సరిగ్గా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గిరిజన ఉద్యోగ సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తేజావత్ పీక్ల, ప్రధాన కార్యదర్శి రూప్ చంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ గౌడ్, యుటీఎఫ్ అధ్యక్షుడు బిక్షమయ్య, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## యాదవుల సదర్ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

*కేతేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:*



జై యాదవ్ జై మాధవ్ నేడు హైదరాబాద్ ఎన్టిఆర్ స్టేడియంలో జరగబోయే యాదవుల సదర్ సమ్మేళనకు శనివారం కేతేపల్లి మండలంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కేతేపల్లి మాజీ జెడ్పిటిసి లక్ష్మమ్మ వెంకటనర్సయ్య యాదవ్ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య యాదవ్, కేతేపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు వీరబోయిన గురుస్వామి యాదవ్, బయ్య అంజయ్య యాదవ్, ముత్తయ్య యాదవ్, జటంగి సైదులు యాదవ్, మున్న నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత



**కేతేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కేతేపల్లి గ్రామానికి చెందిన మట్టిపల్లి నరసింహ కుమారునికి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ కాగా అపరేషన్‌కు అవసరమైన రూ. 2,25000లు ఎల్ఓసి ద్వారా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు రామ్మూర్తికి ఘన సాన్మనం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి ఇటీవల కొండమల్లేపల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు వల్లాల రామ్మూర్తికి సహచార ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. హెచ్ఎం లెంకల మాధవరెడ్డి మాట్లాడుతూ గత 21 ఏళ్లుగా మండలంలోని వివిధ పాఠశాలల్లో పని చేసి ఎంతో మంది విద్యార్థుల విద్యాభివృద్ధికి రామ్మూర్తి కృషి చేశారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడికి వెళ్లిన వృత్తికి వన్నె తీసుకొచ్చే విధంగానే పనిచేయాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బొప్పాని యాదయ్య స్వామి, లతీఫ్, నాగయ్య, శిరీష, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో సాదారణ సమావేశం

**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అద్యక్షతన మున్సిపల్ కమీషనర్ఎ. నాగరాజు ఆద్వర్యంలో కౌన్సిల్ సాదారణ సమావేశాన్ని నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిదులతో చెపట్టే పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి పలువురు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ మేనేజర్‌ప్రశాంత్, సిబ్బంది పాల్గోన్నారు.

## మిత్రులందరు కలిసి అండగా నిలిచి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి మల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లయ్యతో పాటు చదువుకున్న తోటి మిత్రులు గుత్తా దేవేందర్ రెడ్డి, కందిమల్ల వేమారెడ్డి, మందగుల విజయ్‌కుమార్, కుశలవారెడ్డి, మాస వీరయ్య రూ. 5 వేల చొప్పున, సుంకరి యాదగిరి, లవకుశరెడ్డి, మందుగుల యాదయ్య, పగిడిపాటి నరసింహ, గట్టు సుదర్శన్ రెడ్డి, కేస యాదమ్మ, పిన్నోజు మల్లాచారిలు సమకూర్చిన రూ. 50 వేల నగదును పలువురు మిత్రులు మృతుడి భార్యకు శనివారం అందజేసి ఉదారతను చాటుకున్నారు.

## స్వచ్ఛతా అభియాన్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త*




పరిసరాల పరిశుభ్రతతోనే మంచి వాతావరణం ఉర్పడి అటు చదువుకు గానీ ఇటు ఆరోగ్యానికి గానీ మేలు చేసు్తందని మహాత్మాగాంధి శిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన ఆదేశాల మేరకు యునివర్సిటీలో స్వచ్ఛతా అబియాన్ చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ బ్లాక్, యునివర్సిటీ మెయిన్ గేటు, ప్రధాన ద్వారం నుండి లోపలికి వెళ్ళే దారికి ఇరువైపులా ఎన్ఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించి పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥పసుపుల మద్దిలేటి, ప్రోగ్రాం అధికారులు నీలకంఠ శేఖర్, ఒగ్గు సైదులు, స్వప్న రెడ్డి, హరి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులు 15 మందికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం శనివారం నార్కట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అన్ని విధాలుగా అండగా ఉండే ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహశిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, చిరుమర్తి యాదయ్య, సాగర్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, శశిధర్ రెడ్డి, దోసపాటి కోటేశ్వర్, వివిధ గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

*చిట్యాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం హరీష్‌లతో కలిసి స్థానిక కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఇప్పటి వరకు 325 సెంటర్‌లకు గాను కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. సన్న రకాల కొనుగోలు కోసం ప్రత్యేకంగా 80 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు 200400 వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.

## ఛలో నల్లగొండను జయప్రదం చేయండి - ఎంఆర్‌పిఎస్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 29న మాదిగల ధర్మ యుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని ఐటి టవర్ ఎదురుగా జెఎస్ఎమ్ గార్డెన్‌లో జరుగనుందని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ మహాసభకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నారని అన్నారు. సుప్రాంకోర్టు తీర్పును అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు చేపడుతూ మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగ నోటి కాడి ముద్దను లాగేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ అమలు సాధన కొరకు జరుగబోయే భవిష్యత్ కార్యాచరణలో మాదగలు భాగస్వాములు కావాలని కోరారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేత

**కేతేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం నుండి తుంగతుర్తి వరకు బిటి రోడ్ వేయించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను గ్రామ ప్రజలు కోరారు. అట్టి రోడ్ వెయ్యటం వలన మూడు గ్రామాల రైతులకు సామాన్య ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకటిగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

*నకిరేకల్ 26 ప్రభాతవార్త*

నకిరేకల్ మండలం కడపర్తి గ్రామశాఖ మహాసభ కామ్రేడ్ ఆకుల భాస్కర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కామ్రేడ్ కందాల ప్రమీల పాల్గొని మాట్లాడుతూ కడపర్తి గ్రామం మొదటి నుండి కమ్యూనిస్టు పార్టీకి పురిటిగడ్డ ఎల్లంల రాజయ్య, ఆకుల లింగయ్య, ఎల్లంల సత్తయ్య, ఆకుల సోమన్న అనేక మంది ఉద్యమ నేతలు ముందుండి పోరాటాలు చేసిన వ్యక్తులు నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకోని ముందుండి పోరాటాలు చేయాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమతో పండించిన తెల్ల బంగారంను పత్తి కొనుగోలు కేంద్రంను నకిరేకల్ సిసిఐ కేంద్రంను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు మధ్య దళారులు చేతుల్లో తూకాలలో మరియు ధరలో 5000 నుండి 6000 మధ్య ఖరీదు చేస్తున్నారు మోసపోతున్నారు. కనీసం రైతుకు మద్దతు ధర క్వింటాకు 15000 ఇవ్వాలన్నారు. అదేవిధంగా వరి పంటకు మద్దతు ధర ఇచ్చిన విధంగా పత్తి పంటకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాల వలన రైతులు పత్తి చేనులు దెబ్బతిని ఇప్పటికే దిగుబడి రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ శాఖ మహాసభలో నూతన కార్యదర్శిగా గజ్జి రామచంద్రయ్య (చందు), సహాయ కార్యదర్శిగా భూపతి వెంకన్నను ఈ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకటేష్ గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల లింగయ్య, భూపతి శ్రీనివాస్, మాజీ కార్యదర్శి బొడ్డుపల్లి శేఖర్, బెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణగిరిలో శోభాయమానంగా వసంతోత్సవ సేవ

## -కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి నిత్య కళ్యాణం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం, శరత్‌ఋతువు, అశ్వయుజమాసం కృష్ణపక్షం తదియ శనివారం జగదేక చక్రవర్తి అయిన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేకువజామున సుప్రభాత సేవ నిర్వహించి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి ముప్పడి మూడు కోట్ల దేవతలు కొలువుతీరినటువంటి గోపృష్ఠ దర్శనం చేయించి, శ్రీ వెంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో మేళతాళ మృదంగా మంగళ ధనుల మధ్య బంగారు బావి నుండి సువర్ణ బిందె తీర్థమును తీసుకువచ్చి అఖిలాండ బ్రహ్మాండ నాయకుడైన స్వామివారికి మేళతాళ మృదంగం, మంగళ ధ్వనుల మధ్య నిర్వహించి, స్వామివారిని స్వర్ణభరణాలతో పరిమళభిరత పుష్పములతో శోభాయమానంగా అలంకరించి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి నిత్య నూతన వధూవరులైన శ్రీ పద్మావతి వేదా దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పట్టు పితాంబరాలను ధరింపజేసి మలిమయ శోధిత శర్మ భరణాలతో సుగంధ భరిత కుటుంబాలతో అలాంటి శ్రీవారి వైభో మండపం నందు స్వామివారి నిత్యకళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించగా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి భక్తులు మంత్రముగ్ధులైనారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాద వితరణలో సుమారు 3000 మందికిపైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమద్యంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణాలతో మేళతాళ మృదంగా మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించి, శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇవ్వగా అర్చక స్వాములు వేదమంత్రోచరణాలతో శ్రీ స్వామివారికి మంగళహారతి సమర్పించారు. పలువురు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.



# యాదవ సంఘం సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

## -జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట విరేశ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించుకుటకు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 9న పట్టణంలోని సాయిబాబా గుడి నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు దున్నపోతుల ఆట, ఒగ్గుడొల్లు, కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల, గ్రామాల నుంచి యాదవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యాదవ ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వడిచేర్ల కృష్ణ యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు మర్రి పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరీషుని సేవలో ప్రముఖులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని శనివారం కార్మిక, కర్మాగార, వైద్యభీమా సేవా శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ డిపార్టుమెంట్ ఇన్వేస్టిగేషన్ జనరల్ డైరెక్టర్ ఆనంద్‌రాజేశ్వరి బైవరీలు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్వామి వారి ప్రసాదం, మెమోంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

శనివారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఇరు రాష్ట్రాల తాజా రాజకీయ పరిస్థితులతో పాటు రెండు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల తీరుతెన్నుల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆర్ఆర్ఆర్, మూసీ శుద్ధికరణ గురించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వాసంశెట్టి సుభాష్‌కు వివరించగా ఆంధ్రప్రదేశ్‌తో అనుసందానించే ఎన్‌హెచ్-65 విషయంలో మీరు చూపిన చొరవ వల్ల ఆంధ్ర తెలంగాణ మధ్య రవాణా పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఈ సందర్భంగా వాసంశెట్టి సుభాష్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సై సైదా బాబుని సస్పెండ్ చేయాలి

## బెటాలియన్ కానిస్టుబుల్ ఆందోళన

*నల్లగొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త :*

నల్లగొండ రూరల్ ఎస్సై సైదాబాబుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా అన్నేపర్తి 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు శనివారం ఆందోళన చేపట్టారు. బెటాలియన్‌లో బందోబస్తు కొరకు వెళ్ళిన రూరల్ ఎస్సై సైదాబాబును గోబ్యాక్ ఆయన కారు వైపు దూసుకొచ్చారు. కానిస్టేబుళ్ల ఆందోళన ఉద్రిక్తతకు దారి తీయకుండా ఎస్సై సైదాబాబు అక్కడి నుండి వెనుతిరిగి వెళ్ళిపోయారు. తమ కుటుంబ సభ్యుల గురించి సైదాబాబు అసభ్యకరంగా మాట్లాడరని బెటాలియన్ కానిస్టేబుళ్ల నిరసనకు దిగారు. అతనిపై చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కానిస్టేబుళ్ల సెలవులకు సంబంధించి వారి భార్యలు ఆందోళన చేయడంతో ఆరుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన నిరసనలతో వారిపై సస్పెన్షన్ ఎత్తివేశారు. ఆ వివాదం సద్దుమణిగిందనుకునే లోపునే నల్గొండ రూరల్ ఎస్సై సైదాబాబు వివాదస్పద వ్యాఖ్యలు మరో వివాదాన్ని రగిలించాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందిచాల్సి ఉంది.

# డాగ్స్ స్క్వాడ్‌కు ద్వితీయ స్థానం

## డాగ్ హ్యాండిలర్‌ను అభినందించిన ఎస్పీ

*ప్రభాతవార్త, సూర్యాపేట :*




తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీటింగ్‌లో సూర్యాపేట జిల్లాకు చెందిన పోలీస్ డాగ్‌లు నల్గొండ జిల్లా డాగ్‌లతో కలిసి పోటీల్లో పాల్గొన్నాయి. దీనిలో 13 జోనల్స్‌కు చెందిన డాగ్ స్క్వాడ్స్ పాల్గొనగా సూర్యాపేట జిల్లా, నల్గొండ జిల్లా ఉమ్మడి డాగ్ స్క్వాడ్‌లకు ద్వితీయ బహుమతి వచ్చినది. జిల్లా తరుపున పాల్గొన్న డాగ్ హ్యాండిలర్ నరేష్, సతీష్‌లను ఎస్పీ తన కార్యాలయం నందు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అధనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఎఆర్ డియస్‌పి నరసింహచారి, ఆర్ఐ నారాయణ రాజు, సిబ్బంది ఉన్నారు.



# మూసిని సుందరీ కారణం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి
## -త్వరలో మూసినదిలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కొట్టుకపోవడం ఖాయం
## -మూసీ నది నీళ్లు పట్టుకోవడం గొప్పకాదు దమ్మంటే తాగి చూడు కేటీఆర్
## -భువనగిరి,నకిరేకల్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న మూసి పునర్జీవనానికి మద్దతు తెలుపుతూ ప్రజా అవగాహన సదస్సులో భాగంగా ప్రజా చైతన్య యాత్రను పిలాయిపల్లి చౌరస్తా ముక్తానంతారం గ్రామాల మధ్య నుండి వెళ్లే మూసి బ్రిడ్జి మీద అవగాహన యాత్రలో పాల్గొన్న స్థానిక భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఈ యొక్క కార్యక్రమంలో ప్రారంభించారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కాలుష్యం ప్రాజెక్టుకు డిపార్మ్మగా లేకుండా కట్టి ఆగం చేశారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. మూసీ నదిని పిపిపి ప్రైవేట్ పబ్లిక్ ప్రాపర్టీ ద్వారా ప్రక్షాళన చేసి నదికి ఇరువైఉలా షాపింగ్ మాల్స్ కట్టాలి అనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజలు కడుపుకొట్టే విధంగా కార్యక్రమాలు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ హైదరాబాద్ రంగారెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాల ప్రజల యొక్క మురికి నీళ్ల కష్టాల్ని తీర్చాలని మూసి నది మీద ఉన్న ప్రజలు చేతివృత్తులో వారు తదితరులు మురికి కూపంలో ఉంటున్నారు. వారికి డబల్ బవెడ్ రూములు ఇచ్చి వారికి నుండి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం చేస్తుంటే ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయి. ప్రజల వారి యొక్క విష ప్రచారాలు తిప్పు కొట్టాలని మూసి పరివాహక రైతులను కడుపుకొట్టే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్ ఇక్కడ రాజకీయం చేస్తూ ఢిల్లీలో గొప్పలు చెప్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గంగానది ప్రక్షాలను చేస్తే గొప్ప... మా ప్రభుత్వం తెలంగాణ మూసీ నదిని చేస్తే తప్ప... మీ అయ్య కేసీఆర్ ఏ రైతుకు చెప్పి కాలేశ్వరం ప్రాజెక్టు కట్టిండు కేటీఆర్... దక్షిణ కొరియా రాజధాని సియాన్ నగరంలో ఉన్న నదులను వారి ప్రక్షాళన చేసే విధానము వేస్ట్ చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి మూసి పునర్జీవయోగంపై అక్కడి రివర్ ప్లాంట్ అధికారులతో చర్చలు సమావేశాలు చేయడం జరిగింది. అంతేకాకుండా పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగంలోకి తెచ్చి అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సీయోను ఉపయోగిస్తాం అన్నారు. సీయాన్ నగరం నడిబొడ్డు నుండి ప్రవహించే చెంగ్ చియాన్ హైదరాబాద్ మధ్యలో ప్రవేశ మూసి నది లాగా ఒకప్పుడు మురికిమయంగా ఉండేది ఆ నదికి పునర్జీవనం పోశాడు, నేడు అత్యంత సుందర నగరంగా సియాన్ మారిందని మూసీ నది ప్రక్షాళనతో హైదరాబాద్ నగరం కూడా మరో సీయన్ నగరంగా మారున్నదని, నాడు మూసీ నదిని ఉన్న పరిస్థితి ఏమిటో మన తండ్రులకు తాతలకు తెలుసు వెనుకటి రోజుల్లో ఈ మూసీనాది నీళ్లు తాగే వారట అట్లాంటి మోసీ నది నీళ్లను నేడ మూగజీవాలు కూడా తాగే పరిస్థితి లేదు. మూసీ నది పరివారక ప్రాంతాల్లో పండినటువంటి పంటను అమ్ముకునే పరిస్థితి లేదు. కోనేవారు లేరు, తినేవారు కూడా లేరు మూసీ నదిలో ఉన్నటువంటి చేపలను కూడా అమ్ముకునే పరిస్థితి లేదు తినే పరిస్థితి లేదు పరివారక ప్రాంతాల్లో ఉన్నటువంటి కొన్ని గ్రామాల్లో కూడా గొర్రెలు, గేదెలు సంతాన ఉత్పత్తి తగ్గినటువంటి పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయి. భావితరాలకు రక్షణగా ఉందాం, కాపాడుకుందాం కాబట్టి రైతులందరూ విన్నపం చేస్తూ మూసీ ప్రక్షాళన చేయాలంటే మీ సపోర్ట్ అవసరం ఉందని, పరివారక రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి మూసీ నది ప్రక్షాళన మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ నదిని అభివృద్ధి చేస్తాం అంటున్న ప్రభుత్వం మాది మూసీ నదిని అభివృద్ధి చేస్తే తమ పార్టీలకు మనుగడ కూడా ఉండదని తెలుసుకొని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కంకణం కట్టుకొని మరి మూసీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని, కృష్ణానదికి ఉపనదిగా ఉన్న మూసి నది వికారాబాద్‌లో ప్రారంభమై ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మట్టంపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుండడం జరుగుతుంది. హైదరాబాద్ నుండి మూసి నది నీళ్లకు బలి అయ్యేది మొట్టమొదటిగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు మాత్రమే, ఈ నీళ్ల వల్ల పిల్లలు ఆనారోగ్యంతో వ్యవసాయం చేయాలంటే మురుగునీరులో పండించిన వరి పంటకు బి గ్రేడ్‌గా ప్రకటిస్తున్నారు. త్వవరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ నదిని సుందరీకారణంగా చేసి పునర్జీవనంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు మూసి నది పట్టించుకోకుండా మూసి పరివారక ప్రాంతాల ప్రజలను తీవ్రంగా అన్యాయం చేసిందని, మూసీ నదిని పరిశుభ్రంగా చేసిన అని చెప్పుకుంటున్న కేటీఆర్ మూసీ నీళ్లను చూపించడం కాదు, నీకు దమ్ముంటే అదే మూసి నీళ్లను తాగి చూపించాలని, త్వరలో నకిరేకల్ నియోజకవర్గంలో జరగబోతున్న మూసీ నది పునర్జీవనానికి మద్దతుగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోత్తశెట్టి వెంకటేశ్వర్లు, పోట్నక్ ప్రమోద్ కుమార్, తంగడపల్లి రవికుమార్, జాంగిర్, కూర వెంకటేశ్వర్లు, కనుకుంట్ల రేఖ బాబురావు, పంజాల రామాంజనేయులు గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు భారత లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.






# నల్లగొండను సస్యశ్యామలం చేయాలన్న కోమటి రెడ్డి సోదరుల కల సాకారం

**వారి త్యాగాలకు ప్రతిరూపమే ఉదయసముద్రం ప్రాజెక్టు**

**పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మకు జలహారతినిచ్చిన ఎమ్మెల్యే వేముల**

నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఒక వైపు ఫ్లోరిన్ సమస్య మరో వైపు కరువులతో కొట్టుమిట్టాడుతున్న నల్లగొండ జిల్లా ప్రజలు మరియు రైతుల సమస్యలను పరిష్కరించడానికి నల్లగొండ జిల్లా నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కోమటిరెడ్డి మోహన్ రెడ్డిల చిరకాల కల నేడు నేరవేరిందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శనివారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టులోకి మోటార్ల ద్వారా విడుదల చేసిన నీటిని ఆయన పరిశీలించి పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మకు జలహారతిని ఇచ్చి నమస్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తనకు మంత్రి పదవి ఇచ్చి పదవి కాదు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని పట్టుబట్టి 700 కోట్లతో బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌ను ప్రారంభించారు.అనుకున్న అంచనాల మేరకు ప్రాజెక్టు పూర్తయిఉంటే ఇప్పటికే నల్లగొండ, నకిరేకల్, మునుగోడు తుంగతుర్తి నియోజకవర్గాలలో దాదాపు లక్ష ఎకరాలకు సాగు త్రాగు నీరు అందిఉండేదని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టును జిల్లా నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల సహకారంతో నిరంతర పర్యవేక్షణతో ఇప్పుడిప్పుడే పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.నాలుగు రోజులలో పూర్తి స్థాయి నీటిమట్టం వరకు నీరు చేరేలా ప్రణాళిక సిద్ధం చేసి ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు.అన్ని నియోజకవర్గాల ప్రజలు రైతుల పక్షాన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు అభివందనాలు సమర్పిస్తున్నామని వేముల వీరేశం అన్నారు.రిజర్వాయర్‌లో నీటిని విడుదల చేయాగానే పరవల్లు లొక్కుతున్న కృష్ణమ్మ, ఏండ్ల కల నేరవేరిన వేళ రైతులు, ప్రజలు ఆనంధఓత్సాహాలతో ఉప్పొంగిపోయారు.పూర్తిగా లక్ష ఎకరాలకు సాగు నీరందించవే లక్ష్యంగా ప్రాజెక్టు పనులను సాగిస్తున్నామని అన్నారు.ప్రాజెక్టు పూర్తికి సహకరించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాడు కాంగ్రెస్ భ్రుత్వంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును నేడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పూర్తి చేసుకున్నామన్నారు.పదవులతో కాదు ప్రజల శ్రేయస్సులోనే తన ఆనందాన్ని వెతుక్కునే మహానాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఇష్మఒచ్చినట్లు నోరు పారేసుకుంటున్న మాజి శాసన సభ్యులు గాదరి కిషోర్‌ను హెచ్చరిస్తూ తన తెల్లచొక్కా లేకుండా నియోజకవర్గంలో తిరిగితే ఎవ్వరూ కనీసం గుర్తు కూడా పట్టరని, కానీ కోమటిరెడ్డి సోదరులు ఎక్కడ ఉన్నా వారి చుట్టూ ప్రజలు ఉంటారని అన్నారు.అంబుజా సిమెంట్ కంపెనీ వివాదాన్ని తెరమీదకి తెచ్చి ప్రజల్లో సానుభూతి పొందాలని చూస్తున్న నాయకులు వారి హయాంలోనే 2022లో అంబుజా సిమెంట్ కోసం స్థలాన్ని కేటాయించిన విషయాన్ని మరిచిపోయినట్లునర్నారని గుర్తు చేశారు.మున్ముందు ఇలా మతిమరపుతో పని చేస్తే ఆ పార్టీ కార్యకర్తలే వారికి బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు.

అప్పటి సర్కార్ స్థలాన్ని కేటాయించి ఇప్పటి సర్కార్‌పై ఆరోపణలు, ఆందోళణలు చేయడం హేయమైన చర్య అని అన్నారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి,సట్టు సత్తయ్య, వడ్డెగోని నర్సింహ్మా, భరత్, సమ్మద్, ప్రజ్ఞాపురం సత్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు,ప్రజలు పాల్గొన్నారు.





# పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ కె.హన్మంతుజెండగే

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లాలో 21వ అఖిల భారత పశుగణను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హన్మంతుజెండగే అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ వి.కృష్ణ, మండలాల పశు వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ బి.శివరామకృష్ణ, ఔ. సంతోష్, డాక్టర్ అనిల్ కుమార్‌లతో కలిసి పశుగణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పశుగణన సర్వే నాలుగు నెలల పాటు ఉంటుందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి, 25 వరకూ కొనసాగుతుందని, శిక్షణ పొందిన 130 మంది ఎనిమినేరేటర్లు జిల్లాలోని ఆరు మునిసిపాలిటీ, (17) మండలాలలోని(421) గ్రామ పంచాయతీ పరిధిలోని శివారు గ్రామాలు అన్నింటిలోనూ, ఇల్లు ఇల్లు తిరిగి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, ఎద్దులు, కుక్కలు, బాతులు, కోళ్లు, గాడిదలు, గుర్రాలు మొదలైన వాటి సంఖ్య వివరాలు సేకరించి, మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందు పరుస్తారనీ చెప్పారు. పశుపోషకులు వారి వద్దకు వచ్చిన ఎన్యూమరేటర్లకు గుర్తించి పశువుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.



# బిసి గర్జన సభను విజయవంతం చేయాలి

**-బిసి ప్రచార రథాలు ఆవిష్కరణ**

*మిర్యాలగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త*





నవంబర్ 3న మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బిసి గర్జన సభను విజయవంతం చేయాలని బిసి జేఏసి సభ్యులు కోరారు. శనివారం బిసి భవన్ వద్ద సభ ప్రచార రథాలను బిసి జేఏసి నాయకులు, కన్వీనర్ తమ్ముడబోయిన అర్జున్, బిసి జెఏసి నాయకులుకోల సైదులుముదిరాజ్, కన్వీనర్ మారం శ్రీనివాస్, తిరుమలగిరి అశోక్‌లు ప్రారంభించి మాట్లాడారు. రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యంతో రాజకీయ ఉద్యోగాలలోబిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలపడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సభకు ఎమ్మెల్సీ తీర్మాన్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్, మేకలపోతు నరేందర్‌గౌడ్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. బిసిలు ఐక్యమై విజయవంతం చేయాలని పిలుపున్చారు. ఈ కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, జయరాజు, సింగు రాంబాబు, సింగ్‌కృష్ణ, మహేష్‌గౌడ్, పున్నా రాములు, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపద సమగ్ర సమాచారాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ,అక్టోబర్ 26 ప్రభాతవార్త*



వ్యవసాయ, వ్యవసాయ అనుబంధరంగాల్లో ప్రధానమైన పాడి పరిశ్రమలోని పశు సంపద సమగ్ర సమాచారాన్ని పారదర్శక ంగానిర్వహి ంచాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఈనెల 25 నుండి ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించనున్న అఖిలభారత పశుగణన సమగ్ర సమాచార పోస్టర్‌ను శనివారం మిర్యాలగూడ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ పశుగణాలపై ప్రత్యేకంగారూపొందించిన యాప్‌లో పశువులు జీవాల సమాచారాన్ని ప్రతి ఇంటికి వెళ్లి రైతు సోదరుల వద్ద సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాయిని దుర్గారమాదేవి, జ్ఞానేశ్వర్‌ప్రసాద్, సందీప్, స్వప్న, మేఘ్యనాయక్, పశు వైద్య సిబ్బందిజానీపాషా, ఆసీమ్, శ్రీకాంత్, గోపాలమిత్ర, సూపర్‌వైజర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకో అసత్య ప్రచారం మానుకోవాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్**

*మిర్యాలగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలని నల్లగొండ జిల్లాక ాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినసమావేశంలో మాట్లాడారు. పదేండ్లుగా తుంగతుర్తి దళితులకు పట్టిన దరిద్రుడు గాదరి కిషోర్ అని ఆరోపించారు. మంత్రి కోమటి వెంకట్‌రెడ్డికి దళితులపట్ల ప్రేమ అప్యాయత ఉన్నవారన్నారు. మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని, మంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలనిఅయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల ప్రధానకార్యదర్శి గాలం వెంకన్నయాదవ్, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జిలు విష్ణు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల వివక్షత తగదు: కెవిపిఎస్

*మిర్యాలగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



దళితులు, దళత మహిళలపై జరిగే దాడులు, అత్యాచారాలు, దేవాలయాల్లోకి ప్రవేశం తదితర అంశాలపై జరుగుతున్న వివక్షతనురూపుమాపాలని కెవిపిఎస్ రాష్ట్రకమిటి సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. శనివారం ఈ మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి నెల విధిగా పౌరహక్కుల దినోత్సవం రెవిన్యూ, పోలీస్ తదితరశాఖల అధ్వర్యంలోదళితవాడలో నిర్వహించి అధునిక సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలను తొలగించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలాలను దళితులకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. అయన వెంటసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటి సభ్యులు దైద దేవయ్య, వెంకటయ్య, పాపారావు, జనార్థన్, అచ్చాలులున్నారు.

# రైతులు ధాన్యం కల్లాల వద్ద ఆరబెట్టి తీసుకరావాలి

*మద్దిరాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

రైతులు ధాన్యం కల్లాల వద్ద ఆరబెట్టుకొని ఐకేపీ కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని రావాలని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా వారు ధాన్యం రాశుల తేమశాతం పరిశీలించారు. తేమశాతం దొడ్డ వడ్లు 17శాత ం, సన్నాలు 14శాతం ఉండే విధంగా రైతులు ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎపీఎం మైసయ్య, సీసీ నాగార్జున రెడ్డి, వివో అధ్యక్షురాలు లక్ష్మి, మధు రైతులు పాల్గొన్నారు.






# ఘనంగా శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు

*మేళ్లచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేం చేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్ర నామప ారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భ జనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, నల్లాన్ చక్ర వర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు 30వ తేదీలోపు దరఖాస్తు చేయాలి

*మేళ్లచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన స్కూల్ కమిటీ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌కు ఈనెల 30వ తేదీలోపులో దరఖాస్తులు అందజేయాలని కోరారు. 10వ తరగతి దరఖాస్తుకు రికార్డు షీట్, ఆధార్ కార్డు జిరాక్స్, కుల ధృవీకరణపత్రం , ఫొటో జత చేయాలని, ఇంటర్‌కు 10వ తరగతి టిసి, మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, ఫొటో దరఖాస్తుకు జత చేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం సెల్: 9989787189 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి.శ్రీమన్నారాయణతోపాటు ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*కట్టంగూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మికంగాతనిఖీ చేసి పిపిసిలో వసతులు, నిర్వహణ పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యానికి మద్దతు ధర పొందాలన్నారు. ఈ క్యాక్రమంలో ఎపిఎం కస్పరాజు సైదులు, డిటిసిఎస్ జ్యోతి, సిసి కారింగు శంకర్, సంఘం సభ్యులుభవాని, లక్ష్మి, రెహానాబేగం, రైతులు పాల్గొన్నారు.

## రేపు ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ బాలబాలిక జట్ల ఎంపిక

*మిర్యాలగూడ, అక్టోర్ 26 ప్రభాతవార్త*

ఈనెల 28 ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి అండర్-19 బ్యాడ్మింటన్ బాలబాలికల జట్లకు క్రీడాకారుల ఎంపిక నల్లగొండ జిల్లా డిఐఈఓఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఇందిర తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నల్లగొండ ఇండోర్‌స్టేడియంలో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఎంపికకు ఆసక్తి ఉన్న వారు జోనాఫైడ్, పదవ తరగతి మెమోతో హాజరుకావాలని, వివరాలకు పృద్విరాజ్ సెల్: 9154359463 సంప్రదించాలన్నారు

# రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### కీసర సంతోష్‌రెడ్డి

*మోతె,26అక్టోబర్,ప్రభాతవార్త:*

రైతుల మేలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ,కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసన సంతోష్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని హుస్సేనబాద,కొత్తగూడెం,రాఘవపురం , అన్నారి గూడెం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మేదరమెట్ల వెంకటనారాయణ, మాజి సర్పంచ్‌లు గుడిపూడి వెంకటేశ్వరరావు, సీత శ్రీనివాస్‌యాదవ్, అంకిరెడ్డి,పద్మ శ్రీనివాస్, మాజి వార్డు మెంబర్లు ఏలూరి



తిరుపతమ్మ బాబు,నాయిని దుర్గ సతీష్,దున్నపోతుల రవి, గ్రామ నాయకులు ఆలకుంట ముత్తయ్యు, రవిల్లా నాగేశ్వర్‌రావు, పోటు ముఖర్జి , బట్టెం సైదులు,రెడ్డిమాళ్ల రాజు, పాడిశాల బాబు, దున్నపోతుల కార్తీక్, దున్నపోతుల వెంకన్న , గ్రామ కార్యకర్తలు,ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

# ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా జమిలి ఎన్నికలు

### సిపిఎం

*త్రిపురారం,26అక్టోబర్,ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ ప్రమాణికతో ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరిచేందరకు వయోజనులందరూ తమ ఓటు హక్కుద్వారా ఎన్నుకునే ఎన్నికలను అపహాస్యం చేసే విదంగా కేంద్రం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్యు అన్నారు.శనివారం మండల సిపిఎం కమిటి సమావేశం చందనబోయిన అంజయ్యు అధ్యక్షతన స్థానికంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక పోరాటాలపై సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అసువులు బాసిన అమరుల త్యాగాలు వృధా కాకుండా కేంద్రంలోని మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక శక్తులను ప్రోత్సహించే కార్పోరేట్ వ్యవస్థపై పోరాడాలన్నారు.అనంతరం పార్టీ జిల్లా కార్యవర్గ



సభ్యులు చినపాక లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యిందన్నారు.వచ్చే నెల 10న నిర్వహించనున్న మండల మహాసభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శీను, మాజి ఎంపిటిసి చందనబోయిన లక్ష్మయ్యు, మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, రాంచంద్రు, వెంకటయ్యు, జానీ,వెంకన్న, తదితరులు ఉన్నారు.

## *అధిక ధరలను వెంటనే తగ్గించాలి*

### మట్టిపల్లి సైదులు

*మోతె,26అక్టోబర్,ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించి కేరళ ప్రభుత్వ తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 నిత్యావసర వస్తువులను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించడంలో బిజెపి నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించ ారు.అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటివరకు దేశవ్యాప్తంగా అన్నిరకాల నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. బ్లాక్ మార్కెట్‌లో నిలువ ఉంచిన నిత్యావసర వస్తువులను



పేదలకు ఇవ్వాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.అనంతర వివిద డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ నిర్మల, సీనియర్ అసిస్టెంట్ పద్మజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్యు, కక్కిరేణి సత్యనారాయణ, గుంటగాని యేసు,నాగం మల్లయ్యు, దోసపాటి శ్రీనివాస్, చర్లపల్లి మల్లయ్యు, బానోత్ లచ్చిరాం, జంపాల స్వరాజ్యం, అండం వెంకటమ్మ, బానోతు రమేష్,ఉపేందర్, బానోతు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన గడ్డిపల్లి వాసి నర్సింహారావు

*గరిడేపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామానికి చెందిన గడ్డం విజయ కుమార్ మమతల కుమారుడు నర్సింహారావు 'ఎవాల్యుయేషన్ ఆఫ్ ఆంజియ ెటెన్సివ్ రిసెప్టార్ బ్లాకంస విత్ గ్లియల్ గ్లుటమేట్ ట్రాన్స పోర్టర్స్ ఫర్ సెరెబ్రల్ ఇష్కిమియా' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను జె.య స్.యస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మైసూర్, ఫార్మకాలజీ విభాగంలో



డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. జె.యస్.యస్ కళాశాలలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జస్టిన్ ఆంటోని ఆధ్వర్యంలో రీసెర్చ్ స్కాలర్‌గా ఆయన తన పరిశోధనలు చేశారు. అధిక రక్తపోటును నియంత్రించే మాత్రలు, ఆంటిబయోటిక్ మందులు కలిపి వాడటం వల్ల కేంద్ర నాడీ మండలం, చాలక నాడీ వ్యవస్థ పనితీరు ప్రభావాలకు సంబందించి నరసింహారావు రాసిన ఆర్టికల్స్ అంతర్జాతీయ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

# టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల చెక్కు అందజేత

*గరిడేపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త*

గరిడేపల్లికి చెందిన లింగం వీరమ్మ, మీసాల ముత్తయ్యు కుటుంబ సభ్యులకు స్థానిక కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కును శనివారం వ్యవసాయ అధికారి త్రివేణి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాటా ఏఐఏ రీజనల్ మేనేజర్ పొలిశెట్టి సైదులు, కామన్ సర్వీస్ సెంటర్ సూర్యాపేట జిల్లా మేనేజర్ చీమ శ్రీచరణ్, సిఎస్‌సి కేంద్రం నిర్వాహకులు కూరపాటి యుగంధర్, మొదెల రవి, నాగమ్మ, సుజాత,ఆదిలక్ష్మి, అంజయ్యు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

*నూతనకల్,26అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి ఎంపిడివో సునీత ,మండల వ్యవసాయ అధికారి మురళిబాబులు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.రైతులు ఆరబెట్టిన తేమ శాతం కలిగిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్

### భీమా చెక్కు అందజేసిన ఎస్పీ

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



సూర్యాపేట జిల్లా అర్మడ్ రిజర్వ్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ కోటేశ్వరరావు అకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును శనివారం జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడు పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమం నందు అధనపు ఎస్పి నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంఘం సభ్యులు వెంకన్న, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, సిబ్బందది పాల్గొన్నారు.

# టీజీటీ గణితం, టీజీటీ హింది పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

*పెద్దవూర, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గిరిజన గరుకుల విద్యాలయాల సంస్థ, నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల పెద్దవూర యందు ఆంగ్లమాధ్యమంలో బోధించుటకు పార్ట్‌టైం ఉద్యోగమునకు అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. కావున ఆసక్తి గతల అభ్యర్థులు టీజీడబ్ల్యూఆర్‌జేసీ బాయ్స్ పెద్దవూర నందు దరఖాస్తు చేసుకోగలరు. అర్హతల ధ్రువీకరణ పత్రముల జీరాక్స్ ప్రతులతో 29వ తేదీ సాయంత్రం 4గంటల వరకు పెద్దవూర పాఠశాలలో సమర్పించగలరని తెలిపారు. అభ్యర్థులు డిగ్రీ నందు 55శాతం, బీఈడీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, టెట్ అర్హత కలిగి ఉన్న పురుష అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిని స పాల్ తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగళి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకుందాం

ఆలేరు ప్రభాతవార్త:

వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ అన్నారు. శనివారం ఆలేరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలు పింగళి శ్రీపాల్ రెడ్డి మద్దతుగా ఉపాధ్యాయుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన ఫైవ్ డిఏలను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్, ప్రధాన కార్యదర్శి నారెడ్డి దశమంత రెడ్డి, అసోసియేటర్ అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు మద్దూరి కాంతారావు, భాస్కర్; పూల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ గ్రామ కమిటీలు రాజకీయ జోక్యం లేకుండా వేయాలి

## -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల ప్రభాతవార్త:

ఇందిరమ్మ గ్రామ కమిటీలు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా వేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మాసానిపల్లి గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం వేసే గ్రామ కమిటీల ఎంపిక రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ అందే విధంగా పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా సొంత ఇండ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న పేదలకు నిష్పక్షపాతంగా ఇండ్లు మంజూరు చెయ్యాలని అన్నారు. రాజకీయ జోక్యం వల్ల అర్హులైన వారు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్నికల మందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని పేదలందరికీ ఇండ్లను మంజూరు చెయ్యాలని అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మహిళా, యువజన సంఘాలను భాగస్వామ్యం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బత్తిని బిక్షం, మెండెగుజ్జుల సోమయ్య, కన్నబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

## -రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

అమరవీరుల వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వారు నిర్వహించిన ఆన్లైన్ వ్యాసరచన పోటీలలో వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ పాలిటెక్నిక్ విద్యార్థులకు శనివారం విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం తెలంగాణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో నా పాత్ర అనే శీర్షికలపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ వారణాశి సంతోష్ కుమార్ విద్యార్థులకు ప్రేరణ కలిగించి వ్యాసరచన పోటీలను పర్యవేక్షించారు. అనంతరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలకు మా కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి వ్యాసరచన పోటీలు బాగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకట రెడ్డి, వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఇంచార్జ్ రామకృష్ణ, అకాడమిక్ ఇంచార్జ్ సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

గుండాల ప్రభాతవార్త:

ప్రతీ రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. మండలంలోని నూనెగూడెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 250 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మన్ గన్న మాధవరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్, గోపాలమిత్రలు గోవిందు, కృష్ణ, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ నూతన అధ్యక్షులుగా కలకొండ బాబు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పోచంపల్లి మండల గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ నూతన కమిటీని సిఐటియు మహిళా కన్వీనర్ పుట్ట యాదమ్మ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బిక్షం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎండి సలీం, అధ్యక్షులుగా కలకొండ బాబు, ఉపాధ్యక్షులుగా షాపాక స్వామి, సిరిపంగి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు ఉపేందర్, కోశాధికారిగా కలకొండ లింగస్వామి, సహాయ కార్యదర్శులుగా శేఖర్, మహంకాళి శారద, బలరాం, మహిళా కన్వీనర్‌గా కోట జయమ్మ, సబ్బు అరుణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# యాదాద్రి భువనగిరి వార్త

# సభ్యత్వ నమోదులో ప్రత్యేకతగా నిలవనున్న రాజాపేట

రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



బీజేపీ సభ్యత్వ నమోదులో రాజాపేట మండలం పదివేల లక్ష్యాన్ని త్వరలో చేరుకొని నియోజకవర్గంలో ఇతర మండలాలలో ప్రత్యేకంగా నిలవనుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం అన్నారు. శనివారం పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని అనంతరం రాజాపేట మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజాపేట మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో 40 బూతులలో 13 శక్తి కేంద్రాలలో సభ్యత్వ నమోదుకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన ఉందన్నారు. ఇప్పటి వరకు 32 బూతులలో సభ్యత్వ నమోదుకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన ఉందన్నారు. ఇప్పటి వరకు 32 బూతులలో సభ్యత్వ నమోదు టార్గెట్ పూర్తయిందని, మరో మూడు రోజులలో మిగిలిన బూతులలో సభ్యత్వ నమోదు పూర్తి కానుందని అన్నారు. బీజేపీ రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజాపేట ఇంచార్జ్ దాచేపల్లి శ్రీనివాసులు, రేణిగుంట మాజీ ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు డిపాజిట్ చేసి అందజేత

రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



రాజాపేటకు చెందిన జడల శేఖర్‌గౌడ్ ఇటీవల మరణించగా ఆ కుటుంబానికి మనో ధైర్యం అందిస్తూ స్నేహితులు కుటుంబాన్ని పరామర్శించారు. జడల శేఖర్‌గౌడ్ స్నేహితులు కలసి లక్ష రూపాయలను అతని కుమారుడు లోకేష్ గౌడ్ పేరున పోస్ట్ ఆఫీసు ఖాతాలో డిపాజిట్ చేసి అట్టి పుస్తకాన్ని అతని భార్య గీతకు అందజేశారు. శేఖర్‌గౌడ్ కుమారుడు లోకేష్ చదువుల కోసం తమ వంతుగా ఎప్పటికప్పుడు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. శేఖర్‌గౌడ్ మరణాన్ని తాము జీర్ణించుకోవడం లేదని, అతని కుటుంబానికి అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని, ఆనందంలోనే కాకుండా ఆపదలో కూడా తాము వెన్నంటి ఉంటామని జడల శేఖర్ స్నేహితులు అన్నారు.

# రాష్ట్రంలో మెడికల్ మాఫియా నడుస్తుంది

## -పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్

రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రైవట్ హాస్పిటల్‌లలో ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైద్య రంగాన్ని గాలికి వదిలేసిందని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. శుక్రవారం రాజాపేటలో విలేకరులతో ఆయన మాటల్లాడుతూ ప్రైవైట్ హాస్పిటల్స్ లలో మెడికల్ మాఫీయా విపరీతంగా నడసస్తుందని, ప్రైవేట్ హాస్పిటల్స్ ఆదీనంలోనే మెడికల్ మాఫియా భారీ ఎత్తున జరుగుతుందన్నారు. టెస్టుల పేరుతో 5 నుంచి 10 వేలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైనన వైద్య సదుపాయం కల్పించకపోవడం వల్లనే పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్తున్నారన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని మల్లన్ననగర్‌కు చెందిన అక్షయకు రూ.32,500లు సిఎం సహాయ నిధి నుండి మంజూరు కాగా శనివారం చెక్కును మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావులు అందజేశారు. అలాగే పట్టణానికే చెందిన నెక్కెనబోయిన కోటయ్య అనారోగ్యంతో చికిత్స చేసుకోగా ఆస్పత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.35 వేలు చెక్కును మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము, నాయకులు బెల్లంకొండ గురవయ్యలు లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగాఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌లు మాట్లాడుతూ పేద ప్రజల



సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో హుజూర్‌నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి దూసుకు వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి ఉపేందర్ యాదవ్, కౌన్సిలర్ జక్కుల శంభయ్య, జక్కుల మల్లయ్య, జక్కుల జయరాం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి అనుబంధ 327 విద్యుత్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో శనివారం ఐఎన్‌టియుసి అనుబంధ 327 విద్యుత్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగావిద్యుత్ కార్మికుల సమక్షంలో యూనియన్ జిల్లా కమిటి అధ్యక్షుడు కందిబండ వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సందర్భంలో 1954వ సంవత్సరంలో యూనియన్ ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. 1994లో విద్యుత్ కార్మికుల వేతన ఒప్పందం ఫలితంగా విద్యుత్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి సంజీవరెడ్డి అన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో విద్యుత్ కార్మికులందరి సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, విద్యుత్



యూనియన్ డివిజన్ కమిటి అధ్యక్షులు సురేష్, నాయకులు ధర్మారావు, చంద్రమౌళి, నాగరాజు, సురేందర్‌రెడ్డి, సుధాకర్, సురేష్‌రెడ్డి, జహీర్, రమణారెడ్డి, నర్సింహారావు, బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, చలిగంటి జానయ్య, మేళ్లచెరువు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడిపై నిరసన

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ సమక్షంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త అయిన పొగాకు విశ్వేశ్వర్ వార్డు ఆఫీసర్ అయిన మామిండ్ల జయ రాములుపై భౌతిక దాడి చేయడం సహించరాని విషయమని పలువురు మున్సిపల్ ఉద్యోగులు అన్నారు. శనివారం ఈ సంఘటనను నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాదంలో ఉన్న ఒక ఫైల్ మీద సంతకం చేయమని ఉద్యోగి జయరాములును కోరగా చేయనని చెప్పడంతో అతనిపై భౌతికదాడికి మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త దాడి చేయడం విషయంలో ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా వార్డు అధికారుల సంఘం అధ్యక్షులు మూ రగుండ్ల సైదులు, అజయ్, సుధారాణి, లక్ష్మి, మధుబాబు, శేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నారాయణ, వీరమణి, కౌసల్య, అలివేలు, స్నేహలత, శివకుమారి, అన్నపూర్ణ, చంద్రకళ, సలీం, రవి, వెంకట నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో రాణించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

*మఠంపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమ వ్యవస్థాపకులు సమ్మిడి వీరారెడ్డి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించే సమ్మిడి వీరారెడ్డి స్మారక మెరిట్ స్కాలర్ షిప్ బహుమతుల ప్రదానోత్సవ వేడుకను 2023-24 విద్యా సంవత్సరానికి గాను శనివారం పరిశ్రమ ఆడిటోరియంలో నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు, జ్ఞాపికలను, మెరిట్ సర్టిఫికెట్లను పరిశ్రమ అధికారులు విద్యార్థులకు అందజేశారు. మొదటి స్థానం విద్యార్థులకు రూ.20 వేలు, 2వస్థానం రూ.15 వేలు, 3వ స్థానం రూ.10 వేల చొప్పున రూ.4.లక్షల 50వేల నగదును విద్యార్థులకు అందజేసినట్లు పరిశ్రమ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రమణమూర్తి, డిజిఎం హెచ్‌ఆర్ హరిదాసు, డిప్యూటి మేనేజర్ బి.వెంకటరెడ్డి, పలువురు పరిశ్రమ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన యరగాని నాగన్నకు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

రాష్ట్ర ఐఎన్‌టియుసి కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ యరగాని నాగన్నగౌడ్‌కు సామాజిక సేవ విభాగంలో చేస్తున్న కృషికి గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పలువురు నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి పూలమాల, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారంతో ముందుకు వెళుతున్న ప్రజా నాయకుడు యరగాని నాగన్నగౌడ్‌కు డాక్టరేట్ రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. రాబోయే రోజుల్లో యరగాని నాగన్నగౌడ్ రాజకీయంగా రాణించడంతోపాటు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి, నాయకులు షేక్ ముస్తాఫా, కొత్తూరు క్రాంతికుమార్, సలిగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

## వార్డు అధికారి జయరాములుపై దాడిపట్ల సమగ్ర విచారణ చేపట్టాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 26 ప్రభాతవార్త*



వనపర్తి జిల్లా కొత్తపేట మున్సిపల్ కార్యాలయంలో వార్డు అధికారిగా విధులు నిర్వహిస్తున్న మామిండ్ల జయరాములుపై దాడి చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపొగాకు విశ్వేశ్వర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం స్థానిక మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డికి వార్డు అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం చేయమని ఒత్తిడి చేయడంతోజయరాములు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైల్‌పై సంతకం చేయను అని నిరాకరించడంతో మున్సిపల్ మేనేజర్ సమక్షంలో అతనిపై తీవ్ర పదజాలంతో దూషించి కొట్టడం దారుణమన్నారు. వెంటనే విశ్వేశ్వర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జి.మధుసూదన్, బి.అనిత, పి.పాపయ్య, షేక్ రహీం పాష, వి.రమ, ఎన్.సైదులు, గోపినాథ్, టి.నాగరాజు, ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**- మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి**

*నేరేడుచర్ల అక్టోబర్ 26 ప్రభాతవార్త*



మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. లక్ష్మి డిమాండ్ చేశారు. ఆమె శనివారం నేరేడుచర్లలో సిపిఐ అనుబంధ మహిళ సమాఖ్య సభ్యత్వ సేకరణను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయినప్పటికీ మహిళ సాధికారత సాధించలేదన్నారు. ఏ రాజకీయ పార్టీ కానీ తమ కమిటీల్లో మహిళలకు కనీసం 33 శాతం రిజర్వేషన్ కల్పించడం లేదని, శాసన సభ్యుల్లో, శాసన మండలి సభ్యుల్లో పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యుల్లో 33 శాతం ఉండాల్సిన మహిళలు కేవలం 5 శాతానికి మాత్రమే పరిమితం అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించాలని, మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు చేయూతనందించాలన్నారు. అక్టోబర్‌లో జరగనున్న జిల్లా మహిళ సమాఖ్య మహాసభ, నవంబర్‌లో జరిగే రాష్ట్ర మహాసభ, ఢిల్లీలో జరిగే జాతీయ మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాగమణి, లక్ష్మమ్మ, సోమమ్మలు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలి



**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన కమిటీ అధ్యక్షులు కడెం లింగయ్య ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో శనివారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని గత రెండు నెలల నుండి ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చామని బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే బస్ డిపోకు కావాల్సిన వనరులు, వసతులతో పాటు ఆదాయం పెరిగే అవకాశాలు తిరుమలగిరిలో ఉన్నాయని వివరించామన్నారు. తిరుమలగిరి నుండి ప్రతి బస్సు జనగామ, సూర్యాపేట, యాదగిరిగుట్ట, హైదరాబాద్, భువనగిరి, వలిగొండ ఏ రూట్ వెళ్లాలన్నా తిరుమలగిరి కేంద్రంగా ఉంటుందని చెప్పారు. ప్రయాణికులు ఎక్కువ శాతం ఇక్కడి నుండి ప్రయాణం చేస్తారని తెలిపారు. డిపో ఏర్పాటు చేస్తే మొండ్రాయి నుండి పాలకుర్తి, హనుమకొండ, వరంగల్, కొడకండ్ల, తొర్రూర్, మహబూబాబాద్, ఖమ్మం వివిధ రూట్లు కేంద్రంగా ఉందన్నారు. అలాగే సూర్యాపేట తుంగతుర్తి మద్దిరాల వయా తొర్రూర్ అదేవిధంగా వసతులు కలిగి ఉన్నాయన్నారు. ఆర్టీసి అధికారులు స్పందించి తిరుమలగిరికి డిపో నిర్మించుకోవడం కోసం స్థలం కూడా మూడు ఎకరాల స్థలంలో బస్టాండ్ నిర్మాణం చేసి ఉన్నదని తిరుమలగిరి ప్రజలంతా ఏకమై డిపో నిర్మించడానికి బస్టాండు ఉన్న స్థలంలో డిపోను ఏర్పాటు చేసి అంగడి స్థలంలో బస్టాండు ఏర్పాటు చేసినట్లయితే ఇంకా అనుకూలమైన వాతావరణాన్ని ఉన్నదని చెప్పారు. బస్ డిపో తిరుమలగిరిలో నిర్మాణం చేయకపోతే నవంబర్ 1వ తేది నుండి బస్సు డిపో నిర్మాణం అయ్యేంత వరకు బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల పరిసర ప్రాంత ప్రజలను సమీకరించి రిలే నిరహార దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు డిపో ఏర్పాటుకు సహకరించకుండా వ్యతిరేకంగా తిరిగినట్లయితే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, పాష, చిర్రబోయిన హనుమంతు, వేల్పుల లింగయ్య, కొండ సోమయ్య, చిలకల రమేష్, నలుగురి రమేష్, కందుకూరి కొండయ్య, కొత్తగట్టు యాదయ్య, జక్కుల రమేష్, లింగయ్య, రాజు పాల్గొన్నారు.

# చెన్నూర్ రిజర్వాయర్ కింది గ్రామాలకు భూ సేకరణ పరిశీలించిన అధికారులు



**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలం తాటిపాముల, నందాపురం, తిరుమలగిరి, అనంతారం గ్రామాలకు జనగాం జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు రిజర్వాయర్ నుండి కింది గ్రామాలకు నీరు రావడానికి కాలువలకు భూ సేకరణ పనులను ఐబి అధికారులు శనివారం పరిశీలించారు. జనగాం జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, ఈఈ నవీన్, జెఈ విద్యాసాగర్ కలిసి చెన్నూరు రిజర్వాయర్ నుండి లక్ష్మక్కపల్లి రామన్నగూడెం, మొండ్రాయి నుండి సూర్యాపేట జిల్లాకు చెందిన తాటిపాముల, నందాపురం చెరువులోకి నీళ్ల రావడానికి కాలువలకు భూ పరిశీలన చేశారు. అలాగే నవాబుపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలం కొత్తపల్లి, వస్తాకొండూర్ గ్రామాలకు గల కాలువలను పరిశీలించి ఎండాకాలంలో రైతులకు సాగునీటి ఎద్దడి రాకుండా దిగువ ప్రాంతాలలో ఉన్న రైతులకు నీళ్ల అందుతాయని ప రిశీలించారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో అధికారులు పరిశీలించారు. వారి వెంట తాటిపాముల, మొండ్రాయి, గ్రామ రైతులు ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, చెరుకు సోమయ్య, రమేష్ ఉన్నారు.

# పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టాలి



**తుంగతుర్తి 26 ప్రభాతవార్త**

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ముందు పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాటిని నివారించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం బడా కార్పోరేట్ శక్తులకు పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తూ వాళ్ల చెప్పిన మాదిరిగా ధరలను అదుపు చేయలేక సామాన్యులపై అనేక భారం వేస్తుందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచకపోవడం పేద మధ్య తరగతి వర్గాలు ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, విష్ణుమూర్తి, ముత్తయ్య, దేవరాజ్, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్లాసులు, వాటర్ బాటిల్స్ పంపిణీ

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నాడు తిరుమలగిరి హైస్కూల్లో లయన్ మంద పద్మారెడ్డి జన్మదినం సందర్భంగా 9వ తరగతిలో మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థికి 1500, రెండవ ర్యాంకు వచ్చిన ఇద్దరు విద్యార్థినీలకు 750 చొప్పున మరియు 9వ తరగతి పిల్లలందరికి సుమారుగా 70 మంది పిల్లలకు వాటర్ బాటిల్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ప్రదానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేష్, గణేష్, రమేష్, జలగం రామచంద్రన్ గౌడ్, పద్మారెడ్డి, కృష్ణమచారి, శ్రీనివాస్‌గౌడ్, గిరిగౌడ్, సుందర్ పాల్గొన్నారు.




## వేద వేదాంతతీత అచల మహాసభలు

**పెద్దవూర, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



శ్రీధర శివరామ దీక్షిత అచల సిద్ధాంత అఖిల భారత కిమటీ ఆధ్వర్యంలో నల్లగొం డ జిల్లా పెద్దవూర, మునసలమ్మ చెట్టు వద్ద శివరామ దీక్షిత అచల గురు మం దిరంలో ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ జోరిగల బుచ్చి రావ ఎదాసార్యుల మండల ఆరాధన కార్యక్రమం తేదీ 25 -1 0-2024 నుండి 26-10-24 వరకు వేద వేదాంతతీత అచల మహాసభలు అశరీరదారులైన నిజ గురువుల చేత పరిపూర్ణ బోధ, సాంఖ్య, తారక, అమనసలి, మహావాక్య విచారణ ఎంతో విచారణ వాస్తములను బోధించి, గురుబోధ చేత శిష్యులు తరించే మార్గములను బోధించినారు. రెండు రోజులుగా జరుగుతున్న వేద వేదాంత మహాసభలు ముగిశాయని తెలిపారు.




## రైతు సంక్షేమ కమిషన్ సభ్యునికి ఘనంగా సన్మానం

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**



హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణ భవన్‌లో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా చెవిటి వెంకన్న యాదవ్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను గజమాలతో సన్మానించిన రాఘవపురం జైత్య నాయక్ తండా కాంగ్రెస్ పారీన యూత్ అధ్యక్షులు దారావత్ చిరంజీవి నాయక్ మరియు తుంగతుర్తి మాజీ జడ్పిటిసి బానోత్ మాన్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో మానాయికుంట సభను విజయవంతం చేయాలి

**నాగారం 26 ప్రభాతవార్త**



మూసీ నది ప్రక్షాళన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ నిర్వహించే ఛలో మానాయికుంట బహిరంగ సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలవ ఎకంటి సోమయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట ్లాడుతూ తుంగతుర్తి నియె ాజక ా వర్గ పరిధిలోని అడ్డగూడూ రు మ ండలం మానాయికుంట గ్రామంలో నిర్వహించే బహిరంగ రైతుల ఆత్మీయ సమ్మేళన సభకు మూసీ నది పరివాహక ప్రాంత రైతులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మూసీ నది ప్రక్షాళన చేసి మూసీ నది పరివాహక ప్రాంత రైతాంగాన్ని కాపాడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన అన్నారు.

## రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా పదవి భాధ్యతలు చేపట్టిన చెవిటి వెంకన్న

**తుంగతుర్తి 26 ప్రభాతవార్త**

రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా శనివారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణ భవన్‌లో తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ సమక్షంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన దృష్ట్యా పలువురు హర్షం వ్యక్తం చేశారు



# గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కిచెన్, స్టోర్ రూం, డైనింగ్ హాల్లో వండిన భోజనాలతో పాటు పాఠశాల పరిసరాలను, అక్కడి వసతులను పరిశీలించారు. పాఠశాల స్టాఫ్, విద్యార్థుల హాజరు పట్టిక వివరాలను, ఇంక పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల సంఖ్య వారికున్న ఇబ్బందులను సిబ్బందిని తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కలిసి వారి యోగక్షేమాలను, ఎస్ఏ పరీక్షల తీరును తెలుసుకున్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాబార్డ్ నిధులతో చేపట్టిన నిర్మాణ పనులను ఎప్పటివరకు పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. మరోవారం రోజుల తర్వాత తిరిగి పాఠశాలను



సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ వీజీనా, ఎమ్మార్వో శేషగిరిరావు, ఆర్ఐ రాజేష్, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఎంఈఓకు ఘన సన్మానం

రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :



రాజాపేట మండలంలో సుదీర్ఘ కాలంగా మండల విద్యాధికారిగా విధులు నిర్వహించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీపై వెళ్లిన ఎంఈఓ జంగిటి కృష్ణకు శనివారం రాజాపేట ఎంఆర్సీ తరుపున ఆత్మీయ వీడ్కోలు అభినందన సత్కార సమావేశం జరిగింది. ఎంఈఓ చందా రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్, విజయలక్ష్మి, కిరణ్మయి, కోటిరెడ్డి, ప్రభాకర్, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు సుబ్బరాజు, లెనిన్, కనకయ్య, నమిల భరత్‌కుమార్‌గౌడ్, ఎంఆర్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొని కృష్ణ సేవలను కొనియాడారు. శాలువా, జ్ఞాపికతో పూలదండలతో ప్రత్యేక బహుమతులతో జంగిటి కృష్ణను పలువురు సత్కరించారు.

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

## -మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ యువ మోర్చా భువనగిరి పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ.. బీజేపీతోనే దేశం అభివృద్ధి సాధ్యం అని, నరేంద్ర మోదీ వైపు యువత ఆకర్షితులై అత్యధిక సంఖ్యలో బీజేపీ సభ్యత్వం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. భువనగిరి ఖిలాభివృద్ధి పనులు ప్రారంభిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. పర్యాటక కేంద్రంగా భువనగిరి అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జేనపెల్లి శ్యాంసుందర్ రెడ్డి, ప్రధాన




కార్యదర్శి చందా మహేందర్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బట్టు క్రాంతి, రాళ్ల బండి కృష్ణ చారి, రత్నపురం శ్రీశైలం, కొలిచిలిమ మల్లికార్జున్, కందారి శ్రీధర్, ఎంజాల మల్లికా, మేడి కోటేష్, నరాల రమేష్, సాయి కిరణ్, నాగు నరేష్, నరసింహ చారి, నాగు వినోద్, సతీష్, బలరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో పలువురు చేరిక

మోత్కూర్ ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసే పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మోత్కూరన మున్సిపాలిటీ పట్టణంలోని వడ్డెర బస్తికి చెందిన సుమారు 15 మంది యువకులు పల్లపు సాయి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ అద్యక్షులు పోచం సోమయ్య ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు ఎడ్ల రామ్, అన్నెపు సత్యనారాయణ, నరుకుడు బిందెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు ప్రభాతవార్త:




నవంబర్ 10, 11 తేదీలలో వలిగొండలో జరిగే డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చెయ్యాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వడ్డేమాన్ విప్లవ్, భువనగిరి గణేష్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ కార్యాలయంలో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన మాట మీద నిలబడలేక నిరుద్యోగ యువతను మోసం చేయడం మొదటి పనిగా పెట్టుకుందని వారు అన్నారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా పేరుతో యువత ఉపాధి కల్పిస్తామని చెప్పి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే మాట ఊసే లేకుండా బీజేపీ ప్రభుత్వ పరిపాలన ఉందని వారు అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలు అడపతడప అమలు జరుపుతున్న రంగారెడ్డి జిల్లాలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ మాత్రం అమలు చేసిన పరిస్థితి లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మాధవి, నవీన్, సాయిని, కళ్యాణ్, సిద్ధు, గణేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్బంగా సైకిల్ యాత్ర

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణ పరిధిలోని ఎల్లమ్మ గుడి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పోలీసులు సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీసీపీ రాజేష్ చంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డీసీపీ, ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# జీనియస్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




పట్టణంలోని జీనియస్ హై స్కూల్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రెస్పాండెంట్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు సెల్ ఫోన్, టీవీలకు దగ్గరై తల్లిదండ్రులకు, తాతా, మనవాళ్లకు మధ్య ప్రేమానురాగాలు తగ్గి కుటుంబ బంధాలను మర్చిపోతున్నారని, తల్లిదండ్రుల మధ్య ప్రేమను, తాతా, నానమ్మల ప్రేమకు దూరమవుతున్నారని అన్నారు. కుటుంబ బాధ్యతలను చిన్నారులకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, ఫ్యాషన్ షోలను తాతా, నానమ్మలు వీక్షించి తమ సంతోషాలని వ్యక్తపరచి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందించారు. అదేవిధంగా తాతా నాన్నమ్మలకు కూడా మ్యూజికల్ చైర్ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, కార్యక్రమంలో పాల్గొన్న తాత నానమ్మలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి.స్వర్ణలత, ఏవో జి.రవి, అకాడమిక్ ఇంచార్జ్ జెయేష్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలిక చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన పల్లపు స్వామి కూతురు నిమోనియాతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అదే గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు ద్వారా అందజేశారు



# మృతుడి కుటుంబానికి కాలనీవాసుల ఆర్థిక సహాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలులో రోడ్డు ప్రమాదంలో మరణించిన మోత్కూర్ గ్రామానికి చెందిన వారాల వెంకన్న కుటుంబానికి సాయి నగర్ కాలనీ వాసులు ఆర్థిక సహాయంగా రూ.17వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడిగే విజయ, శ్రీహరి, బండారు వేణు, బండారు నవీన్, పల్లపు సమ్మయ్య, బండారు అంజయ్య, దామరోజు సోమలింగ చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విభాగం నాయకునికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మండల ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ ఇటీవల ఎర్నియా రావడంతో తీవ్ర కడుపునొప్పితో ఇబ్బందిపడుతుండగా శనివారం ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయగా, ఇట్టి విషాన్ని తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ వెంటనే నిమ్మల శ్రీనును పరామర్శించి తక్షణ సహాయం కింద రూ.10వవేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ లక్ష్మీ నరసింహ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రామచంద్రు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.సమీర్, మండల కాంగ్రెస్ నాయకుడు జినుకల కనకయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీని ప్రారంభించి పాల్గొన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద నుండి ప్రారంభమైన క్లాక్ టవర్, గుండెగోని మైసయ్య గౌడ్ విగ్రహం, ప్రకాశం బజార్, వయా డిఈఓ ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది పట్టణ యువకులతో ఉత్సాహంగా సాగిన భారీ బైక్ ర్యాలీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 ప్లాగ్ డే నిర్వహిస్తున్నాం. వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని దీనిలో భాగంగా ఈరోజు పట్టణ కేంద్రంలో ఎందరో అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో





ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అలాగే ర్యాలీ సందర్భంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ కొరకు హెల్మెట్ తప్పక ధరించాలని వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన వాహనదారులు మరణించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్‌రెడ్డి, డానియల్, సైదులు, నాగరాజు, కొండల్‌రెడ్డి, ఆర్ఐలు సంతోష్, శ్రీను, సూరప్పనాయుడు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అమరుల స్ఫూర్తి కొనసాగించాలి: ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారం పట్టణంలోని ఎంవిఅర్ ఫంక్షన్‌హాల్‌లో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పలువురు పోలీసులు ఇతర పౌరులు 106 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు కోట కరుణాకర్‌రావు, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు సుధీర్‌కుమార్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, శేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్ , పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

## ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట :

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల అస్మారకంగా ఈ రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. పోలీసులు త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్దఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. సూర్యాపేట జిల్లా ఆసుపత్రి సిబ్బంది పాల్గొని రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించారు. అలాగే తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా తలసేమియా పరిరక్షణ స్వచ్చంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరం నందు యువత, పోలీసు సిబ్బంది కలిసి 200 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఎఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, ఎఆర్ డియస్‌పి నరసింహాచారి, సూర్యాపేట డియస్‌పి రవి, ఆర్ఐ నారాయణ రాజు, సిఐలు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను,రఘువీర్ రెడ్డి, యస్ఐలు, ఆర్‌యస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ గారు మాఊరి బడి గోడు వినరూ..

**...వివాదాలకు కేంద్రబిందువుగా మారుతున్న విద్యా వ్యవస్థ**

**....గాడితప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం**

**..ఆంధోనలు నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**...చేతిలెత్తేస్తున్న ఉన్నతాధికారులు**

చింతపల్లి,26అక్టోబర్,ప్రభాతవార్త:

నిత్యం వివాదాల సుడిగుండంగా చింతపల్లి మండలం విద్యాశాఖ వ్యవస్థ కొనసాగుతున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే చనిపోయిన ఉపాధ్యాయునికే బదిలీల్లో పదోన్నతి కలిపిస్తూ అడ్డంగా బుక్కయిన సంఘట, అక్రమ డిప్యుటేషన్‌లపై జిల్లా విద్యాశాఖను కుదిపేసిన సంఘటన మరువకముందే మరిన్ని ఆసక్తికరమైనవి మండల విద్యాశాఖలో చోటు చేసుకుంటున్నాయి.

నెల్వలపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు నిమిత్తం స్థానికులు ముందుకు వచ్చి సహకరిస్తున్నా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం మూలంగా ఉపాధ్యాయులు ఇలా విధుల్లోకి వస్తూ అలా వెళుతుండటంతో విద్యార్థుల భవిష్యత్తుప్రశ్నార్థకంగా మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఏకంగా ఆంధోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ బడికి తాళం వేసి ధర్నా నిర్వహించారు. అయినా విద్యాశాఖ అధికారుల్లో ఏమాత్రం చలనం కనిపించడంలేదు. నెల్వలపల్లి పాఠశాల పరిస్థితి మరికొన్ని పాఠశాలల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వం ఒక వైపు కార్పోరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో మన ఊరు మన ఊరు మన బడి , అమ్మ ఆదర్శ పాఠశాలల స్కీం కింద నిధులు కేటాయిస్తూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాద్యాయులు లేకపోవడంతో ప్రభుత్వ ఆశయం గాడి తప్పుతున్నట్లు అవతోంది. ఇప్పటికైనా పాఠశాల బలోపేతం చేసేందుకు దాతలు ముందుకు వస్తున్నా ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుతుందని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి విధులపట్ల అలసత్వం ప్రదర్శించే ఉపాద్యాయులపై ఏమేరకు కరడాఝుళిపిస్తారో వేచి చూడాల్సిందే.

కలెక్టర్ సార్ మా ఊరి గోడు పట్టించుకోండి:

...నెల్వలపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు

చింతపల్లి మండలం నెల్వలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ముందు గ్రామస్తులు పాఠశాలకు తాళం వేసి ప్రభుత్వం మా పాఠశాలకు కేటాయించిన టీచర్‌ను మా పాఠశాలకే పంపాలని నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంవగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలలో 1నుండి 8వ తరగతివరకు ఉండగా, ఉపాద్యాయులు 37 సబ్జెక్టులు బోధించాలి కానీ మా పాఠశాలకు ప్రభుత్వంచే నిర్ణయించబడ్డ పోస్టులు 7 ఉండగా, కేవలం ముగ్గురు ఉపాద్యాయులతో బోధన నిర్వహిస్తుండగా, గ్రామస్తులు ఉపాద్యాయుల, తల్లిదండ్రుల ,అధికారులు దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం డిఎస్సీ నియామకాల్లో ఎస్జిటి టీచర్‌ను ఈ నెల 16న నియమించారు. ఎటువంటి ప్రభుత్వ ఆదేశాలు లేకుండా ఆ టీచర్‌ను పోలేపల్లి రాంనగర్ ప్రాథమిక పాఠశాలకు పంపడం జరిగింది. తమ పాఠశాలకు కేటాయించిన టీచర్‌ను తిరిగి తమ పాఠశాలకే పంపించాలని పేరెంట్స్ అధికారులను కోరుతున్నారు. అక్రమ డిప్యుటేషన్‌పై పంపిన జిల్లా శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల రాజకీయ పార్టీలకు అతీతంగా ధర్నాలు, రాస్తా రోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

